RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY — తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 154 ISSUE NO : 154 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | మంగళవారం,డిసెంబర్,9,2025 Tuesday,December,9,2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-



## మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ

### రూ.3 కోట్ల రివార్డున్న కమాండర్ లొంగుబాటు

ఛత్తీస్‌గఢ్: మావోయిస్టు ఉద్యమానికి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్‌లో 11 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, రూ.3 కోట్ల రివార్డు ఉన్న కీలక నేత రాంధేర్ కూడా ఉండటం గమనార్హం. రాంధేర్ చాలాకాలంగా ఎంఎంసీ (మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్) జోన్‌లో అత్యంత క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. గతంలో మిళింద్ తెల్టుంబే మరణించిన తర్వాత ఆయన ఎంఎంసీ బాధ్యతలను స్వీకరించారు.



## అట్టహాసంగా గ్లోబల్ సమ్మిట్ ప్రారంభం

- రెండు రోజులపాటు ట్రాఫిక్ మళ్లింపు
- సమ్మిట్ చుట్టూ భారీగా బందోబస్త్ ఏర్పాటు



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ రైజింగ్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం భారత్ ఫ్యూచర్ సిటీలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న గ్లోబర్ సమ్మిట్ ప్రారంభమయ్యింది. ఈ సదస్సుకు 44 దేశాల నుంచి 154 మంది అంతర్జాతీయ ప్రతినిధులు హాజరవుతున్నారు. ఈ కార్యక్రమాన్ని సోమవారం మధ్యాహ్నం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో సమ్మిట్ వేధిక అయిన ఫ్యూచర్ సిటీలోని మీర్‌ఖాన్‌పేట పూర్తిగా భద్రతా వలయంలో వెల్లింది. దేశ, విదేశాలకు చెందిన ఫార్చ్యూన్ 500 కంపెనీల ప్రతినిధులు, ముఖ్యమంత్రులు, మంత్రులు, దిగ్గజ పారిశ్రామిక కంపెనీల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరు కానుండటంతో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.



## ఇండిగో సంక్షోభంపై అత్యవసర చర్చ కుదరదు

- ఇప్పటికే ప్రభుత్వం అన్నిరకాలు చర్యలు తీసుకుంటోంది
- పిటిషన్లపై విచారించేందుకు ధర్మాసనం తిరస్కరణ

న్యూఢిల్లీ, డిసెంబర్8 :ఇండిగో విమానాల రద్దుపై న్యాయ జోక్యం కోరుతూ దాఖలైన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించడానికి సుప్రీంకోర్టు సోమవారం నిరాకరించింది. పరిస్థితులను గమనించి, దానిని పరిష్కరించడానికి కేంద్రం చర్యలు తీసుకుందని పేర్కొంది. లక్షలాది మంది వివిధ విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారనే వాస్తవాన్ని తాము గమనించామని సుప్రీంకోర్టు తెలిపింది. ఇది చాలా తీవ్రమైన అంశం. లక్షలాది మంది విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారు. భారత ప్రభుత్వం సకాలంలో చర్య తీసుకుని ఈ సమస్యను గుర్తించిందని మాకు తెలుసు. ప్రజలకు ఆరోగ్య సమస్యలు మరియు ఇతర ముఖ్యమైన సమస్యలు ఉంటాయని తెలుసఅని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోమాల్య బాగ్చితో కూడిన ధర్మాసనం పేర్కొంది.



## ఆమ్రపాలికి హైకోర్టులో చుక్కెదురు

### క్యాట్ ఉత్తర్వులపై హైకోర్టు స్టే

హైదరాబాద్,డిసెంబర్8 : ఏఎస్ అధికారి ఆమ్రపాలికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. ఆమ్రపాలిని తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఇచ్చిన ఆదేశాలపై స్టే విధించింది. క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఆమ్రపాలికి సూచించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. ఆమ్రపాలిని ఏపీకి కేటాయిస్తూ గత ఏడాది అక్టోబర్‌లో కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ డీవోపీటీ ఉత్తర్వులు ఇచ్చింది. వాటిని ఆమె క్యాట్‌లో సవాలు చేశారు. దీంతో ఆమ్రపాలిని తిరిగి తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఆదేశాలిచ్చింది. ఈ క్రమంలో క్యాట్ ఉత్తర్వులను డీవోపీటీ మళ్లీ హైకోర్టులో అప్పీలు చేసింది. ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదని డీవోపీటీ వాదించింది. హరికిరణ్ రిజర్వ్ కేటగిరీ కాబట్టి ఆయనతో ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదని వివరించింది. ఈ క్రమంలో క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.



## తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్

### రాష్ట్ర ఎదుగుదలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

### తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్' ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్ అంటూ రాష్ట్ర ఎదుగుదలలోప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కొత్త రాష్ట్రమైన తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందని అన్నారు. 2047కు సరికొత్త లక్ష్యాలు నిర్దేశించుకొని ముందుకు సాగుతున్నామన్నారు. 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలనేదే తమ ఆశయమన్నారు. ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న ' తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల నుంచి ఆలోచనలు, అభిప్రాయాలు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్

- అబద్దాలే ఆయన శ్వాసగా పాలన
- రేవంత్‌ది ప్రైవేట్ లిమిటెడ్ పాలన
- రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత ఏదీ
- **రెండేళ్ల పాలనపై బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు**

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్ అని,ఆయన ఏం మాట్లాడినా అబద్ధమే అంటూ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. రెండేండ్ల పాలనలో దోపిడీ తప్ప పారదర్శక లేదని, ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ చేసిందేమీ లేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రిది ప్రైవేట్ లిమిటెడ్ పాలన అని, తన రెండేండ్ల పాలనలో చేసింది ఒక్కటైనా చెప్పగలడా అని ప్రశ్నించారు. ప్రజాభవన్‌ను జల్సాలకు, విందులు, వినోదాలకు ప్రజాభవన్‌ను కేరాఫ్‌గా మార్చారు అంటూ ఘాటు విమర్శలు చేశారు.




## యథేచ్ఛగా బియ్యం అక్రమ రవాణా..!

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న 15 చెక్‌పోస్టులను ఎత్తివేయడంతో అక్రమంగా ధాన్యం రవాణా దందా మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతోంది. అధికారుల నిర్లక్ష్యం రాష్ట్ర రైతన్న పాలిట శాపంగా మారుతోంది. ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం తరలి రాకుండా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తుండటంతో యథేచ్ఛగా అక్రమ ధాన్యం దందా కొనసాగుతోంది.ఒకటి, రెండుసార్లు అక్రమంగా వస్తున్న వరిధాన్యం లారీలను పట్టుకున్నప్పటికీ.. ముడుపుల బాగోతంతో చాలావరకు చూసీ చూడనట్లుగానే వదిలేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా ధాన్యం అక్రమ రవాణా అడ్డుకట్టకు సివిల్ సప్లయ్ శాఖ రాష్ట్రంలోని 17 జిల్లాలలో 56 ఇంటర్నల్ చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తామని, వాటిలో సీసీ కెమెరాలతో పాటు ఆకస్మిక తనిఖీలుంటాయని చెప్పినా.. ఆచరణ లేదనే విమర్శలు ఉన్నాయి. వానాకాలం సీజన్‌లో65.96 లక్షల ఎకరాల్లో వరి సాగైందని, 159.15 లక్షలటన్నుల దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది.ఈ ధాన్యంలో 75 లక్షల టన్నులను ప్రభుత్వం సివిల్ సప్లయ్ శాఖ ద్వారా సేకరించనున్నట్లు ప్రకటించింది.




## కొనసాగుతున్న ఇండిగో సంక్షోభం

- దేశవ్యాప్తంగా వందలాది విమానాల రద్దు
- విమానాశ్రయాల్లో ప్రయాణికుల పడిగాపులు

న్యూఢిల్లీ, డిసెంబర్8 : దేశీయ విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభం కొనసాగుతోంది. వరుసగా ఏడో రోజు సోమవారం కూడా దేశవ్యాప్తం గా వందలాది విమానాలు రద్దయ్యా యి. ఢిల్లీ, ముంబై, చెన్నై, హైదరాబా ద్, బెంగళూరు, కోల్‌కతా, జైపూర్, శ్రీనగర్ సహా పలు ఎయిర్‌పోర్టుల్లో విమానాలు రద్దయ్యాయి. దీంతో ప్ర యాణికులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. ఎయిర్ పోర్టుల్లో పడిగాపు లు పడుతున్నారు. సోమవారం ఉదయం ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇం టర్నేషన్ ఎయిర్‌పోర్టులో మొత్తం 134 విమానాలు రద్దయ్యాయి. అం దులో 75 డిపార్చర్స్ కాగా, 59 అరైవల్స్ ఉన్నాయి. బెంగళూరులోని కంపెగౌడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు లో 127(65 అరైవల్స్, 62 డిపా ర్చర్స్) ,హైదరాబాద్‌లో 77(38 అరైవ ల్స్, 39 డిపార్చర్స్), చెన్నైలో 71, అహ్మదాబా ద్‌లో 20, వైజాగ్‌లో ఏడు, ముంబై, కోల్‌కతా, శ్రీనగర్‌లోనూ పదుల సంఖ్యలో విమానాలు రద్దయ్యాయి. మొత్తంగా సోమవారం ఉదయం 9:30 గంటల సమయానికి దేశ వ్యాప్తంగా 360 ఇండిగో విమానాలు రద్దు అయ్యాయి.

# భద్రాచలంలో భారీగా గంజాయి పట్టివేత





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 08, (తెలంగాణ దిశ)** :భద్రాచలంలోని కూనవరం రోడ్డులో పోలీసులు తనిఖీలు చేస్తుండగా అశోక్ లైలాండ్ వాహనం పోలీసుల తనిఖీలను గమనించి పారిపోతుండగా భద్రాచలం టౌన్ ఎస్ఐ సతీష్ తన సిబ్బందితో ఆ యొక్క వాహనాన్ని వెంబడించి పట్టుకున్నారు.. అశోక్ లైలాండ్ వాహనంలో పైన మొత్తం కూలర్ ప్యాడ్స్ పెట్టే కొబ్బరి పీస్ మాటున గంజాయి తరలిస్తున్నట్లు గుర్తించారు. కూలర్ ప్యాడ్స్ మొత్తం తీయగా కొబ్బరి పీస్ కాదు గాని కోట్లు విలువగల గంజాయి ఉండటంతో పోలీసులు అవాక్కయ్యారు. వెంటనే నలుగురిని అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు.. భద్రాచలంలో అక్రమంగా పట్టుబడ్డ గంజాయి పై ఎస్పీ రోహిత్ రాజ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఒరిస్సా నుంచి మహారాష్ట్ర కు అశోక్ లేలాండ్ వాహనంలో ప్రభుత్వ నిషేధిత గంజాయిని అక్రమంగా తరలిస్తుండగా భద్రాచలం పట్టణ ఎస్ఐ సతీష్ తన సిబ్బందితో ఆ యొక్క భావనని వెంబడించి కట్టుకుని తనిఖీలు చేయగా అందులోని 110 ప్రభుత్వం నిషేధిత గంజాయి ప్యాకెట్లు ఉన్నాయి గంజాయి ప్యాకెట్ లో విలువ సుమారు 1,11,48,300 రూపాయలు ఉంటుందని నలుగురిని అదుపులో తీసుకుని విచారణ చేపట్టగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చింతూరు మండలం మోతుగూడెం గ్రామానికి చెందిన కూరపాటి బుచ్చయ్య, కలుముల రమేష్, హైదరాబాద్ కు చెందిన షేక్ షఫీ వుద్దీన్, మహమ్మద్ మోసిన్ ఈ నలుగురు అరెస్ట్ చేసి ఒక అశోక్ లైలాండ్ వాహనం నాలుగు సెల్ ఫోన్ లను సీజ్ చేసినట్లు ఎస్పీ రోహిత్ రాజ్ తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పట్టుకోవడంలో ఎస్ఐ సతీష్ ఎంతో చకచక్యంగా పట్టుకున్నారు. అంతేకాకుండాఎస్ఐ సతీష్ తన సిబ్బంది సిసిఎస్ టీమును ఈ కేస్ విచారణ అధికారి సీఐ నాగరాజు వారి సిబ్బందిని, కేసు పరివేక్షణ అధికారి ఏ ఎస్ పి భద్రాచలం వారి సిబ్బందివారి సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

## మాచర్ల శ్రీనివాసులకు భద్రత

**తిరుపతి,తెలంగాణ దిశ :** పరకామణి కేసులో రిట్ పిటీషనర్ అభ్యర్థన మేరకు మాచర్ల శ్రీనివాసులకు అలిపిరి పోలీసులు భద్రత కల్పించారు. ఇంటి వద్ద గంట గంటకు రక్షక్, బ్లూకోట్ పోలీసుల నిఘా ఏర్పాటు చేసారు. శ్రీనివాసు లు ఇంటికి ఉన్న సి సి కెమెరాలు కమాండ్ కంట్రోల్ కు అనుసంధానం చేసారు. అలిపిరి పోలీసుల బృందం శ్రీనివాసులు ఇంటికి వెళ్లి ధైర్యం చెప్పింది.

## పాఠశాలకు జయన్న ఫౌండేషన్ చేయూత

**హుజురాబాద్,తెలంగాణ దిశ :** మండలంలోని కందుగుల గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలకు మౌలిక సదుపాయాలు అందించి ఉదారత చాటుకున్నారుమంచినీటి సరఫ రా కోసంమోటారు, పైప్‌లై న్ ఏర్పాటు చేశారు. విద్యార్థుల వినియో గానికి ప్లేట్లు, గ్లాసులు, బాలికలకు సానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జయన్న ఫౌండేషన్ చైర్మన్ గుడిపాటి సరిత–జైపాల్ రెడ్డి మాట్లాడతూ...విద్య, ఆరోగ్యం అభివృద్ధికితమ స్థాయిలో సహకారం అందిస్తామన్నారు.

# కార్మిక హక్కులు హరించడమే!



న్యూఢిల్లీ: నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను హరిస్తోందని, వారిని మోసగిస్తోందని కేంద్ర కార్మిక సంఘాల ఐక్య వేదిక విమర్శించింది. న్యూఢిల్లీలో సమావేశమైన జాతీయ కార్మిక సంఘాల సంయుక్త వేదిక ప్రకటన విడుదల చేసింది. శుక్రవారం నుంచి కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను ఏకపక్షంగా అమలులోకి తీసుకురావడాన్ని ఖండించాయి. నోటిఫై చేసిన లేబర్ కోడ్‌లు ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తాయని, కార్మికుల సంక్షేమానికి తీవ్ర విఘాతం కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఈప్రతిపాదనలను ప్రారంభం నుంచి కార్మికులు వ్యతిరేకిస్తున్నా కేంద్రం మొండిగా ముందుకెళ్తుందని,29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ వాటి స్థానంలో కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ చట్టాలను తీసుకొచ్చిందని ప్రకటనలో తెలిపింది.2019లో వేతనాల కోడ్ అమలులోకి వచ్చిన వెంటనే కార్మికులు నిరసనలు తెలిపారు. దాని తరువాత జనవరి 2020న దేశవ్యాప్తంగా శ్రామికులు సాధారణ సమ్మె నిర్వహించి తమ నిరసన గళాన్ని వినిపించారు. మరో మూడు కార్మిక కోడ్‌లైన పరిశ్రమ సంబంధాల కోడ్, సామాజిక భద్రతా కోడ్, వృత్తి భద్రత, ఆరోగ్యం–పని పరిస్థితులపై కోడ్‌లను అదే ఏడాది సెప్టెంబరులో అమల్లోకి తీసుకొచ్చిందని ప్రకటనలో కార్మిక సంఘాలు గుర్తు చేశాయి. దీన్ని వ్యతిరేకిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం)తో కలిసి కార్మిక సంఘాలు 'చలో ఢిల్లీ' నిర్వహించినా మోడీ ప్రభుత్వం లోచలనం రాలేదని విమర్శించాయి. చారిత్రాత్మక దేశవ్యాప్త సమ్మెలో దాదాపు 25 కోట్లకు పైగా కార్మికులు పాల్గొన్నారని, కార్మికుల నుంచి తీవ్ర ప్రతిఘటన ఉన్నప్పటికీ కేంద్రం లేబర్ కోడ్‌లను అమలు చేయడానికే సిద్ధపడిందని పేర్కొన్నాయి. బీహార్ ఎన్నికలు అయ్యేంత వరకూ వేచిచూసి, ఫలితాలు అనుకూలంగా వచ్చిన వెంటనే కార్మికవర్గంపై దాడిని తీవ్రతరం చేసిందన్నారు. వెంటనే ఐఎల్‌సి (భారత కార్మిక సభ)ను సమావేశపర్చాలని కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు. భారత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే 2015 నుంచి ఐఎల్‌సిని సమావేశపరచడం లేదని పేర్కొన్నారు. ముసాయిదాపై జరిగిన సమావేశంలోనే నూతన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరినా పట్టించుకోలేదన్నారు.

కార్మిక సంఘాల విజ్ఞప్తులను, నిరసనలను, సమ్మెలను పట్టించుకోకుండా కేంద్రం బడ్జెట్ సమావేశాలకు ముందు తమకు అనుకూలమైన వారితో సమావేశమై లేబర్ కోడ్స్‌ను యజమానులకు అనుకూలంగా, కార్మికులకు ప్రతికూలంగా మార్పులు చేశారని విమర్శించారు. ఇది తిరోగమన చర్య అని, కార్మిక హక్కులను కాలరాసే చట్టాలను ఖండిస్తున్నామని ప్రకటించారు. శ్రామికులపై దాడిని ప్రతిఘటించాలని, ఐక్యంగా కేంద్రాన్ని నిలువరించాలని పిలుపునిచ్చారు. కార్మికులను బానిసలుగా ఈ చట్టాలు చేస్తాయన్నారు. జీవనోపాధిపై కేంద్రం చేస్తున్న దాడిగా అభివర్ణించారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పెరిగిపోతున్న తరుణంలో కేంద్రం శ్రామికులపై యుద్ధం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం (కిసాన్ సంయుక్త మోర్చా)ను కలుపుకుని దేశవ్యాప్తంగా కార్మికులు పని ప్రదేశాల్లో నిరసనలు తెలపాలని పిలుపునిచ్చారు.

సోమవారం నుంచి గేట్ మీటింగ్‌లు, నివాస ప్రాంతాల్లో జనరల్ బాడీ మీటింగ్‌లు తక్షణమే నిర్వహించాలని కార్మికులను కోరింది. వెంటనే ప్రభుత్వం లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని,

లేని పక్షంలో పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని కేంద్రాన్ని కేంద్ర కార్మిక సంఘాల ఐక్య వేదిక హెచ్చరించింది. ఈ ప్రకటనపై సిఐటియు, ఐఎన్‌టియుసి, ఎఐటి యుసి, హెచ్ఎంఎస్, టియుసిసి, ఎస్ఇడబ్ల్యుఎ, ఎఐసిసిటియు, ఎల్‌పిఎఫ్, యుటియుసి నేతలు సంతకాలు చేశారు.


# ఫుట్ పాత్ లపై కబ్జాలను తొలగించిన అధికారులు..

## ట్రాఫిక్ పోలీసుల తీరుపై సర్వత్రా విమర్శలు



**శేరిలింగంపల్లి,తెలంగాణ దిశ:** ఫుట్ పాత్ లను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడమే కాకుండా, వ్యాపారాలు నిర్వహిస్తున్న కబ్జారాయుళ్ల పై కొరడా ఝుళిపించారు. మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు, చందానగర్ జీహెచ్ఎంసీ అధికారులు.ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్ఎంసీ అధికా రులతో కలిసి ఫుట్ పాత్ కబ్జాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. మియాపూర్ హెచ్ఎంటీ స్వర్ణపురి రోడ్ నుంచి జేపీ నగర్ రోడ్ వరకు రహదారి ఇరువైపులా ఉన్న అన్ని ఫుట్‌పాత్ ఆక్రమణలు, రోడ్ ఎన్‌క్రోచ్‌మెంట్‌లను తొలగించారు. ఫుట్ పాత్ లపై నిల్వ చేసిన వ్యాపార వస్తువులు, షెడ్లు, అనధికార స్టాళ్లు, వాహనాల అడ్డంకులను క్లియర్ చేశారు. ఈ సందర్భంగా చందానగర్ టీపీఎస్ అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ.. అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని అన్నారు. అయితే మెయిన్ రోడ్డును ఆక్రమించి ఫుడ్ స్టాల్స్, ఇతర వ్యాపారాలు నిర్వహిస్తూ ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న వారిని వదిలేసి గల్లీల్లో ఉన్న ఫుట్ పాత్ లపై చర్యలు తీసుకోవడం పట్ల తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. అటు ఉదయం సాయంత్రం వేళల్లో ట్రావెల్స్ బస్సులను అనుమతిస్తున్న మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు.. ఎంత జామ్ ఏర్పడినా పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, కానీ గల్లీల్లో హడావుడి చేస్తూ చిరు వ్యాపారులను ఇబ్బంది పెట్టడం ఏంటని పలువురు విమర్శిస్తున్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి అడ్డంగా ఉన్న ఫ్లెక్సీలు, బ్యానర్లు తొలగించాలి



**కాప్రా, డిసెంబర్ 08, (తెలంగాణ దిశ)** :కాప్రా డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ చౌరస్తాలో ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి అడ్డుగా నిరంతరం పెడుతున్న ఫ్లెక్సీలు బ్యానర్లను తొలగించాలని కోరుతూ నేతాజీ నగర్ చౌరస్తా గణేష్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ కు సమర్పించిన వినతిపత్రంలో కోరారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం చుట్టూ తరచుగా ఫ్లెక్స్ బ్యానర్‌లు, జెయింట్ ఫ్లెక్స్ బ్యానర్‌లు, పర్సనల్ కమ్ కమర్షియల్ అడ్వర్టైజింగ్ పోస్టర్‌లు, స్టిక్కర్లతో వేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. జాతీయ నాయకుడు నేతాజీ విగ్రహాన్ని ఫ్లెక్స్, గెయింట్ ఫ్లెక్స్ బ్యానర్‌లను ఏర్పాటు చేయడం వల్ల అనేక ప్రమాదాలు జరుగు తున్నట్లు వివరించారు. ముఖ్యంగా ఈ నేతాజీ నగర్ 'చౌరస్తా' ల్యాండ్‌మార్క్ తెలియకుండానే వ్యక్తిగత, వాణిజ్య ఉత్పత్తుల మార్కెటింగ్ ప్రకటనల బ్యానర్‌లతో కప్పి వేస్తున్నారని వివరించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం చుట్టూ పోస్టర్లు, స్టిక్కర్లు అంటించకుండా, ఫ్లెక్సీలు, బ్యానర్‌లు, జెయింట్ ఫ్లెక్స్ బ్యానర్‌లను ఏర్పాటు చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఇందుకు అధికారులు సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

# కాప్రా డివిజన్ ప్రజల సమస్యలను పరిష్కరించాలి

## - బిఆర్ఎస్ నాయకుడు గోగికార్ శివకుమార్



**కాప్రా, డిసెంబర్ 08, (తెలంగాణ దిశ)** :కాప్రా డివిజన్ పరిధిలోని కాలనీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బిఆర్ఎస్ నాయకుడు గోగికార్ శివకుమార్ సోమవారం కాప్రా సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు. సాయి నగర్ స్మశాన వాటిక ముందు ఏర్పడిన మట్టి కుప్పల కారణంగా రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని వివరించారు. అలాగే సాయి నగర్ – సాయిబాబా నగర్‌లలో స్ట్రీట్ లైట్ సమస్యలు కారణంగా ప్రతిరోజూ ప్రజలు చీకట్లో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ రెండు ముఖ్యమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ కు సమర్పించిన వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నమని తెలిపారు. కాప్రాడివిజన్‌అభివృద్ధి కోసం ప్రతి సమస్యను పట్టించుకుని పరిష్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## గొర్రెల పెంపకం దారులకు

# వెన్నుదన్నుగా నిలవండి

**సహకార సంఘానికి**
**మంచి పేరు తీసుకురండి**
**సంఘానికి ప్రభుత్వం నుంచి సహకారాలు**
**అందేలా ప్రత్యేకంగా కృషి చేస్తా**
**గొర్రెల పెంపకం దారుల సమస్యల**
**పరిష్కారానికి పాటుపడండి**
**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్**
**నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**



**కరీంనగర్,తెలంగాణ దిశ :** కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా యూనియన్ నూతన కమిటీ చైర్మన్, సభ్యులకు వెలిచాల అభినందనలు గొర్రెల పెంపకం దారుల కు వెన్నుదన్నుగా నిలుస్తూ కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా యూనియన్ తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలువాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం యూనియన్ నూతన కమిటీ చైర్మన్ భాష వేణి మల్లేష్ యాదవ్ తో పాటు సభ్యులు హైదరాబాదులో వెలిచాల రాజేందర్ రావు ను మర్యాదపూర్వకం గా కలిశారు. ఈ సందర్భంగా రాజేందర్ రావ్ నూతనంగా ఎన్నికైన చైర్మన్ తో పాటు సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్రావు మాట్లాడుతూగొర్రెల పెంపకం దారుల సంఘానికి ప్రభుత్వం నుంచి పథకాలు ఇతరత్రా నిధులు పెద్ద మొత్తంలో మంజూరు అయ్యేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గొర్ల పెంపకం దారుల సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు కరీంనగర్ జిల్లాకు పెద్ద సంఖ్యలో అందేలా సంబంధిత మంత్రి వాకటి శ్రీహరి తోనూ ప్రత్యేకంగా చర్చిస్తానని పేర్కొన్నారు. సంఘం చైర్మన్, సభ్యులు కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. మీ పరిధిలో పరిష్కారం కానీ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేం దుకు చర్యలు తీసుకుంటామన్నారు. సంఘం నిబంధనలకు అనుకూలంగా బాధ్యత యుతంగా పనిచేస్తూ తెలంగాణ రాష్ట్రంలోనే అత్యుత్తమ సంఘంగా మంచి పేరు తీసుకురావాలని రాజేంద్రరావు సూచించారు. ఈకార్యక్రమంలో గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం యూనియన్ నూతన కమిటీ చైర్మన్ భాష వేణి మల్లేష్ యాదవ్ తో పాటు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యంతో చదవాలి

## పోత్కపల్లి ఎస్సై కొండ రమేష్



**పెద్దపల్లి,తెలంగాణ దిశ:** కొలనూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పాఠశాల విద్యార్థినీ– విద్యార్థులకు అవగాహన సదస్సు కార్యక్రమం నుఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పోత్కపల్లి పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చదువు చెప్పిన గురువులకు కన్న తల్లిదండ్రులకు మనం పుట్టి పెరిగిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని,విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేద నకు గురికాకూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలని సూచించారు. 18సంవత్సరాలు నిండని అమ్మాయిలకు వివాహం చేస్తే దాని బాల్యవివాహం అంటారు. అలాంటి వాటిని ప్రభుత్వం నిషేధించింది ఎక్కడైనా బాలవివాహము జరుగుతున్నట్టుగా తెలిస్తే పోలీస్ వారికి తెలపాలి. విద్యార్థులు అవసరం మేరకు మాత్రమే మొబైల్ ఫోన్ ని వాడాలి. విద్యార్థులు క్రమశిక్షణ,మంచి ప్రవర్తనకలిగి ఉండాలి. ఉపాధ్యాయులతో తోటి విద్యార్థులతో క్రమశిక్షణతో మంచిగా ఉండాలి. లక్ష్యాన్ని నిర్ణయించుకొని ఆ లక్ష్యాన్ని సాధించే దిశలో మంచి ప్రయత్నం చేయాలి. భవిష్యత్తు ప్రణాళికతో చదువుకోవాలి. విద్యార్థులకు ఉపాధ్యాయులు భవిష్యత్తు బాటలాగా ఉంటారు కాబట్టి వారు మందలించిన అది విద్యార్థులకు మంచి విద్యను బోధించడానికి అని గుర్తించాలి. ప్రతి విద్యార్థి భవిష్యత్తులో సమాజంలో మంచి పౌరుడిగా ఉండడానికి కృషి చేయాలి. విద్యార్థులు క్రమశిక్షణతో మంచిగా చదువోవాలని చదువుతో పాటు సమానంగా క్రీడల్లో పాల్గొనాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మైనర్ డ్రైవింగ్ చేయరాదు హెల్మెట్ ధరించే డ్రైవింగ్ చేయాలి. మత్తు పదార్థాలకు గుట్కాల మద్యపానియాల అలవాట్లకు దూరంగా ఉండాలి అమ్మాయిలు మహిళలు పట్ల గౌరవం కలిగి ఉండాలి. ఈవ్ టీజింగ్ రాగింగ్ వంటి వాటి జోలికి వెళ్ళకూడదు తల్లిదండ్రులను గురువులను ఉపాధ్యాయులను గౌరవించాలి ఉన్నత లక్ష్యాన్ని పెట్టుకొని మంచిగా చదువుతూ ముందుకు సాగాలి అని సూచించారు. కార్యక్రమంలో ప్రధానాచార్యులు ఏసుదాసు ఉపాధ్యాయులు విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఐబొమ్మ రవి ప్రశ్నలకు సమాధానం ఏదీ..?

రవి అలియాస్ ఐబొమ్మ రవి అరెస్టు తర్వాత ఆయన చుట్టూ సోషల్ మీడియాలో విపరీతంగా చర్చ నడుస్తోంది.. పైరసీ, డాటా చోరీ, కాపీ రైట్ వంటి నేరాలకు రవి పాల్పడినట్టు పోలీసులు చెబుతుండగా, చిత్రంగా అదే సమయంలో ఆయనకు మద్దతుగా సోషల్ మీడియాలో పోస్టులు పెద్ద సంఖ్యలో వస్తున్నాయి నేరారోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి, అదీ సినిమా పైరసీ, డాటా చోరీ వంటి నేరాలకు పాల్పడ్డాడని చెబుతున్న ఇమంది రవికి మద్దతుగా నెటిజన్లు పోస్టులు పెట్టడం ఇప్పుడు పెద్దఎత్తున చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా సోషల్ మీడియాలో " సపోర్టు రవి, వియ్ సపోర్టు రవి" అంటూ కామెంట్లు పెడుతున్నారు..ఐ బొమ్మ, బప్పం వెబ్‌సైట్ల నిర్వాహకుడు ఇమంది రవిని అరెస్టు చేసి ఆయన దగ్గర్నుంచి హార్డ్ డిస్కులు, కంప్యూటర్లు, ల్యాప్ టాప్ లు స్వాధీనం చేసుకుని విశ్లేషించగా.. కీలక విషయాలు తెలిశాయని హైదరాబాద్ పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ ప్రకటించారు."రవి వద్ద 21వేల సినిమాలు, 50 లక్షల మంది సబ్‌స్క్రైబర్ల డాటా ఉంది" అని సజ్జనార్ చెప్పారునేరారోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి అరెస్టు అయితే, ఇలా పాజిటివ్ కామెంట్లు రావడం, పోస్టులు పెట్టడంపై సోషల్ మీడియాలోనూ చర్చ నడుస్తోంది.సినిమా పైరసీని సమర్థించడం లేదని చెబుతూనే, సినిమా టికెట్ రేట్ల అంశాన్ని ప్రస్తావిస్తున్నారు నెటిజన్లు.సినిమా టికెట్ల రేట్లు ఎక్కువగా ఉంటున్నాయని, సినిమా విడుదలైన రెండు వారాలపాటు రేట్లు పెంచడం కారణంగా థియేటర్లకు వెళ్లి చూడటం భారంగా ఉంటోందని సోషల్ మీడియాలో పోస్టు పెడుతున్నారు యూజర్లు.ఇక థియేటర్ కు వెళ్లినప్పుడు అక్కడ పాప్ కార్న్ రేట్లు, కూల్ డ్రింక్స్ రేట్లు ఎక్కువగా ఉంటున్నాయనేది నెటిజన్ల నుంచి వస్తున్న వాదన.సినిమా టికెట్ రేట్లు అందుబాటులో ఉంటే, ప్రజలు పైరసీవైపు వెళ్లే పరిస్థితి ఉండదు కదా.. అని వాదిస్తున్నవారూ ఉన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం, ప్రభుత్వం నుంచి అనుమతి తెచ్చుకుని మొదటి రెండు వారాలపాటు టికెట్లు రేట్లు పెంచుకునేందుకు వీలుంటుంది. అలాగే పాప్‌కార్న్ రేట్ల విషయంలోనూ జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గిస్తూ 2023లోనే కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.అయినప్పటికీ, పాప్‌కార్న్, బెవరేజస్ లూజ్ సేల్స్ పేరుతో రూ.150 నుంచి రూ.300 వరకు విక్రయిస్తున్నారని చెబుతున్నారు సినీ ప్రేక్షకులు.'రూ.30 ఉండే పాప్ కార్న్ రూ.700 వరకు అమ్ముతుంటే, సినిమాలు ఏ విధంగా చూసేది' అని ప్రభాకర్ చౌటి అనే వ్యక్తి ట్విటర్(ఎక్స్)లో ట్వీట్ చేశాడు.ఇదే విషయంపై సోమవారం మీడియా సమావేశంలో సినీ ప్రముఖులని ప్రశ్నించగా.. వారి నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. ఈ విషయంపై వారు స్పందించకుండానే మీడియా సమావేశం నుంచి వెళ్లిపోయారు.అయితే, సినిమా టికెట్ల రేట్లు అందుబాటులో ఉండాలనేది మా అభిప్రాయం కూడా అని బీబీసీతో చెప్పారు నిర్మాత, తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు."సినిమా టికెట్ల రేట్లు తగ్గించడానికి మావంతుగా ఎఫ్‌డీసీ తరఫున ప్రయత్నిస్తాం. టికెట్ల రేట్ల విషయంలో అందరితో మాట్లాడి అభిప్రాయం తీసుకుంటాం. టికెట్ రేట్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని మేమూ కోరుకుంటున్నాం" అని చెప్పారు దిల్ రాజు.సినిమా టికెట్ రేట్లను చూపిస్తూ పైరసీ సినిమాలు చూస్తామని చెప్పడం ఏ మాత్రం సహేతుకంకాదని రాజు అన్నారు.మరోవైపు, రవికి మద్దతుగా మీమ్స్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు కొందరు యూజర్లు. శివాజీ సినిమాలో.. రజనీకాంత్ అరెస్టు అయ్యాక పోలీసులు కొడుతున్న సీన్‌ను స్పూఫ్ చేసి.. రవిని కొట్టలేమంటూ చెబుతున్నట్లుగా మీమ్స్ చేసి పెట్టారు కొందరు సోషల్ మీడియా యూజర్లు.మీమ్స్, సోషల్ మీడియాలో రవికి మద్దతుగా పోస్టులు పెట్టడాన్ని స్వయంగా హైదరాబాద్ కమిషనర్ సజ్జనార్ మీడియా సమావేశంలో ప్రస్తావించారు."అతను సినిమాలు పైరసీ చేసి ఉచితంగా మీకు చూపిస్తున్నారని అనుకుంటున్నారు. కానీ, వెబ్‌సైట్ల ద్వారా మీ వ్యక్తిగత డాటాను తీసుకోవడంతో సైబర్ క్రైమ్స్, ఏదో ఒక క్రైమ్‌కు గురయ్యే అవకాశం ఉంటుంది" అని చెప్పారు.సమాచారం అంతా డాటా వెబ్‌లో ఉంటుందని, సైబర్ నేరగాళ్లు డాటా వాడుకునే అవకాశం ఉందంటూ హెచ్చరించారు సజ్జనార్.రవి అరెస్టుపై సినీ ప్రముఖులు స్పందించారు. పైరసీ కారణంగా సినీ పరిశ్రమ ఎంతో నష్టపోతోందని చెప్పారు."నకిలీ విత్తనాలు, నకిలీ మందులు ఎలా హానికరమో, పైరసీ సినిమాలు అదే స్థాయిలో హానికరం. ఉచితంగా సినిమాలు చూస్తున్నామని జనం భావిస్తున్నారు. కానీ, దాని చాటున వ్యక్తిగత డాటాను వారు సేకరిస్తున్నారు. ఈ విషయం గుర్తించాలి" అని బీబీసీతో చెప్పారు నిర్మాత దగ్గుబాటి సురేశ్ బాబు.ఐబొమ్మ రవి సినిమా పైరసీ కాపీలను వెబ్‌సైట్లలో పెడుతున్నాడనీ, వేరొకరి సొత్తును చోరీ చేస్తున్నాడనీ అన్నారాయన. ఈ విషయంలో అతనేమీ రాబిన్ హుడ్ కాదని అభిప్రాయపడ్డారు.తెలుగు చిత్ర పరిశ్రమ తరఫున తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ యాంటీ పైరసీ సెల్ నుంచి సినిమా పైరసీకి వ్యతిరేకంగా పోరాడుతున్నట్లుగా చెప్పారు నిర్మాత దిల్ రాజు."ప్రతి సినిమాకు ఎంతో కష్టం ఉంటుంది. దాన్ని ఇల్లీగల్‌గా చూడటం మానేసి మూడు వారాల తర్వాతనో, నాలుగు వారాల తర్వాతనో ఓటీటీలో కూడా చూడొచ్చు" అని దిల్ రాజు చెప్పారు.లైట్‌మెన్ నుంచి థియేటర్ బయట వాచ్‌మెన్ వరకు ఎంతోమంది సినీ ఇండస్ట్రీ మీద ఆధారపడి జీవిస్తున్నారని నటుడు చిరంజీవి అన్నారు. అలాంటివారి శ్రమను దోచుకోవడం సరికాదని చెప్పారు.ఐబొమ్మ రవి అరెస్టు సినిమా సూపర్ హిట్ సీన్‌లా ఉందని దర్శకుడు రాజమౌళి అన్నారు. తనను పట్టుకోలేరని ఐబొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకులు పెట్టిన పోస్టును ప్రస్తావించారు.వారు సవాల్ చేస్తే, పోలీసులు చాలెంజింగ్‌గా తీసుకుని రవిని అరెస్టు చేశారని అన్నారు రాజమౌళి."ఏదీ ఉచితంగా రాదు. సినిమాలు ఉచితంగా చూస్తున్నామని ప్రజలు అనుకుంటున్నారు. వెబ్‌సైట్ల నిర్వాహకులకు డబ్బును ప్రజలే ఇస్తున్నారు. పర్సనల్ డాటాను విక్రయించడం ద్వారా ఇస్తున్నారు. పేరు, ఫోన్ నంబరు, ఆధార్ నంబరు ఇవ్వడం ద్వారా వాటిని నేరగాళ్లకు అమ్ముకుంటున్నారు" అని అన్నారు రాజమౌళి.సినిమా పరిశ్రమకంటే కూడా ప్రజలే ఎక్కువ నష్టపోతున్నారని రాజమౌళి అభిప్రాయపడ్డారు.రవిని అరెస్టు చేసిన పోలీసులు ఆయనపై బీఎన్ఎస్, ఐటీ, కాపీరైట్ చట్టాల కింద కేసులు నమోదు చేశారు.వీటి కింద నేరం రుజువైతే ఉల్లంఘన తీవ్రతనుబట్టి మూడేళ్ల నుంచి ఏడేళ్ల వరకు జైలు శిక్ష, జరిమానాలు పడే అవకాశం ఉంది.ఇమంది రవిపై ఐటీ యాక్టులోని 66సీ, 66ఇ కింద కేసులు పెట్టారు పోలీసులు. భారత న్యాయ సంహితలోని 318(4) ఆర్/డబ్ల్యూ 3(5), కాపీ రైట్ యాక్టు 63,65 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.మోసపూరితంగా వేరొకరి ఐడెంటిటీని దొంగిలించడం.. డిజిటల్ సిగ్నేచర్, పాస్‌వర్డ్, ఇతరత్రా ముఖ్యమైన ఐడీలు దొంగిలించారనే అభియోగాలపై ఐటీ యాక్టులోని 66సీ సెక్షన్ కింద కేసు పెడతారు. నేరం రుజువైతే మూడేళ్ల వరకు జైలు శిక్ష, రూ.లక్ష వరకు జరిమానా పడే అవకాశం ఉంది.ఐటీ చట్టంలోని సెక్షన్ 66ఇ అనేది గోప్యతకు సంబంధించినది.

# పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులు..?!




## - రామగుండంలో రాపిడోలకు అనుమతి లేదు..!?

## - చోద్యం చూస్తున్న స్థానిక పోలీసులు..?!

గోదావరిఖని,తెలంగాణ దిశ:రామగుండంలో ఆటో డ్రైవర్ల దౌర్జన్యం రోజురోజు కు మితిమీరుతుందని స్థానిక ప్రజలు, ప్రయాణికులు అనుకుంటు న్నారు. ఏక్కడ లేని విధంగా చార్జీలు వసూలు చేస్తూ ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. రామగుండం లోని ఆటో డ్రైవర్లు తమ ఇష్టానుసారంగా రేట్లు పెంచి ప్రయాణికుల నుండి అధిక మొత్తంలో చార్జీలు వసూలు చేస్తున్నారని స్థానిక ప్రజలు అనుకుంటు న్నారు. ముఖ్యంగా రామగుండంలోని రైల్వే స్టేషన్ కు ముందున్న ఆటో డ్రైవర్లు ప్రయాణికులపై దౌర్జన్యానికి దిగడమే కాకుండా ప్రయాణికులతో అసభ్యకరంగా మాట్లాడుతున్నారని కొందరు మహిళలు అంటున్నారు. అంతేకాకుండా స్థానిక ఆటో డ్రైవర్లు మద్యం సేవించి ఆటోలు నడుపుతున్నారని స్థానిక ప్రజలు అనుకు ంటున్నారు. రామగుండం రైల్వే స్టేషన్ ముందు విపరీతమైన ఆటోలు ఉండడంతో ట్రాఫిక్ అంతరాయం కలుగుతు ందని వాహనదారులు అంటున్నారు. రామగుండంలో ఆటో డ్రైవర్లు రోడ్డుపైన ఇష్టా రీతిగా ఆటోలు తిప్పుతూ ప్రయాణికులకు, వాహన దారులకు ఇబ్బంది కలిగిస్తున్నారని అంటున్నారు.

**ఇష్టం వచ్చినట్లు పెంచిన ఆటో చార్జీలు:** రామగుండం రైల్వే స్టేషన్ అడ్డాదగ్గర ఉన్న ఆటో డ్రైవర్లు తమకు ఇష్టం వచ్చినట్లు చార్జీలు పెంచడమే కాకుండాప్రయాణికుల పట్లముఖ్యంగా మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడడమే కాకుండాతాము చెప్పిన రేట్లు ఇవ్వాలంటూదౌర్జన్యంచేస్తున్నారని స్థానిక ప్రజలు అనుకుంటున్నా రు. ముఖ్యంగారాత్రి సమయంలో ప్రయాణికుల వద్ద అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని ప్రయాణికులు అంటున్నారు.

**పరిమితికి మించి:** రామగుండం రైల్వే స్టేషన్ అడ్డా డ్రైవర్లు ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను కూర్చో పెడుతున్నారని అంతేకాకుండా ఆటో డ్రైవర్లు చరవాణి మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆటో డ్రైవర్లు తమ ఆటోలో ఇష్టానుసారంగా సౌండ్ సిస్టంను ఏర్పాటు చేస్తూ ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తున్నారు. ఆటో డ్రైవర్లు విధిగా వేయాల్సిన ఖాకి చొక్కాను ధరించకుండా వాహనాలు నడుపుతు న్నారని, రామగుండంలో ఇంత జరుగుతున్న ఆటో డ్రైవర్ల పై స్థానిక పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం కారణంగా ఆటో డ్రైవర్లు ప్రయాణికులపై దౌర్జన్యానికి పాల్పడు తున్నారని స్థానిక ప్రజలు అనుకుంటున్నారు.

**మా అడ్డాలో రాపిడోలకు అనుమతి లేదు:** రామగుండం నియోజక వర్గంలోయువతకు, నిరుద్యోగులకు రాపిడో ఉపాధి అవకాశం కల్పిస్తున్న తరుణంలో కొందరు అల్లరి మూకలు,స్థానిక ఆటో డ్రైవర్లు రాపిడో డ్రైవర్లను వేధిస్తున్నారని రాపిడో డ్రైవర్లు అంటున్నారు. రామగుండం రైల్వే స్టేషన్ పరిధిలో రాపిడులకు అనుమతి లేదని స్థానిక ఆటో డ్రైవర్లు, అందరూ అల్లరి మూకలు రాపిడో డ్రైవర్ల పై దాడిచేస్తున్నారని, రైడును క్యాన్సల్ చేపిస్తున్నారని రాపిడో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనా రామగుండం రైల్వే స్టేషన్ సమీపంలోనిఆటో డ్రైవర్లుప్రయాణికులను ఇబ్బందులగురి చేయడమే కాకుండాఅధిక మొత్తంలోచార్జీలువసూలు చేస్తూపరిమి తికిమించి ఆటోలు నడుపుతున్న మహిళలు,ప్రయాణికుల పట్లఅస భ్యకరంగా ప్రవర్తిస్తున్న స్థానిక పోలీసులు జోక్యం కల్పించుకోక పోవడంపె స్థానిక ప్రజలు అనుమానలు వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**మంథని,తెలంగాణ దిశ:** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్ పిలుపునిచ్చారు. మంథని మండలం ఆరెంద, వెంకటాపూర్ గ్రామాలలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, మంథని డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్ ల సూచన మేరకు మంథని మండలం ఆరెంద గ్రామంలో మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆరెంద, వెంకటాపూర్ యూత్ కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆరెంద యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులుగా కొమ్మిడి నరేష్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా జోడు రాజేష్,ఉయ్యాలా నవీన్,ప్రధాన కార్యదర్శిగా నూకల రాజేందర్, కార్యదర్శులుగా అట్టెం రాజశేఖర్, రసమళ్ళ నవీన్,కోశాధికారిగా బిబ్బర రామకృష్ణ, అధికార ప్రతినిధిగా గాడిపు మనోజ్ కుమార్,ప్రచార కమిటీ కన్వీనర్లుగా సూరగోన సాయి,మాసిరెడ్డి రాజకుమార్,కార్యవర్గ సభ్యులు గా జోడు రమేష్, కేస్సేటి సుజన, బాలేం మధుకర్,జోడు సాయికిరణ్, శీలం శ్రీకాంత్,జోడు రాకేష్,భూంపెల్లి రామకృష్ణరాతిపెల్లి మధుకర్, ఆరాపెల్లి రాజసమ్మయ్య,ఆరాపెల్లి సాయి,రాతపెల్లి రాజేంద్ర ప్రసాద్ లు ఎన్నికైనట్లు వారు ప్రకటించారు. అదేవిధంగావెంకటపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా రిక్కుల రాజేందర్,ఉపాధ్యక్షులుగా దాగం రమేష్, ప్రధాన కార్యదర్శిగా పిట్టల నాగరాజు, కార్యదర్శిగా చిట్యాల ప్రవీణ్,కోశాధికారిగా కొత్తపల్లి మధుకర్,అధికార ప్రతినిధిగా రేగటి మల్లికార్జున,ప్రచార కమిటీ కన్వినర్ గా నాగునూరి వెంకటేష్, కార్యవర్గ సభ్యులుగా అనపర్తి రాజబాపు,బండారి శ్రీను,గూడ మల్లన్న, బండారి అంజి,మేకల రమేష్,పంచిక శ్రీధర్,గూడ రాజన్న,గూడ సమ్మన్నా, తాడవేనా విజయ్,జంగ స్వామి,బండారి అనిల్,బండారి విజయ్, బండారి నరేష్ లు ఎన్నికైనట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాదుల శ్రీకాంత్,పెద్దపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నూకల కమల్ లు మాట్లాడుతూ పార్టీని భలోపేతం చేయడానికి ఉత్సహంగా పనిచెయ్యాలని అన్నారు. రాబోయేస్థానిక సంస్థ ఎన్నికల్లో సైనికుడిలా పనిచేసి పారీగెలుపు కోసం కృషి చెయ్యాలని అన్నారు.అనంతరం నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియచేశారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఇంచార్జి నూకల కమల్, గ్రామ శాఖ అధ్యక్షులు ఉట్ల అనిల్ రెడ్డి, మాజీసింగల్ విండో డైరెక్టర్ బిబ్బరి కిషన్, మాజీ వార్డ్ మెంబెర్ సభ్యులు మాసిరెడ్డి,లక్ష్మరెడ్డి,జాడి రామస్వామి, మాజీ యూత్ అధ్యక్షులు జోడురమేష్,సీనియర్ కాంగ్రెస్ నాయుకులుజోడు సద్వాలి, గుండెపుశ్రీనివాస్,కంకణాల సత్యనారా యణ,కొమ్మిడి అరుణ్ రెడ్డి,కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, జెరిపోతుల రాజబాపు,నూకల రమేష్,జోడు రాజయ్య, వెంకటాపూర్ గ్రామం నుండి గ్రామ శాఖ అధ్యక్షులు రాజి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్‌నాయుకులు అనపర్తి శ్రీను,గూడ మల్లన్న,గూడ సమ్మన్న,యూత్ కాంగ్రెస్ నాయు కులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హుజురాబాద్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

## విలేకరుల సమావేశంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రణవ్

**హుజురాబాద్,తెలంగాణ దిశ:** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తీర్పు తెలంగాణ పల్లెల్లో మరోసారి రాబోతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ వొడితల ప్రణవ్ అన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ గతానికంటే భిన్నంగా ఈసారి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం మొదలు పెట్టామని దాంట్లో భాగంగా 18ఏళ్ళు నిండిన ఆడబిడ్డలందరికీ ఇందిరా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా ఇందిరా మహిళా శక్తి ద్వారా చీరలు పంపిణీ చేస్తున్నామని,వాటిని తీసుకున్న మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని ఇలాంటి నాణ్యమైన చీరలు అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పినట్టుగా బడ్జెట్ కి అనుగుణంగా నిధులు ఒక్కో రంగానికి కేటాయిస్తున్నామని దాంట్లో భాగంగానే శుక్రవారం నాడు సన్నవడ్లు పండించిన రైతులకి బోనస్ కోసం 200 కోట్ల నిధులు విడుదల చేశామని ఇది రైతు ప్రభుత్వం అని మరోసారి రుజువైందని అన్నారు.దాంతోపాటు మహాలక్ష్మి పథకంలో భాగంగా గ్యాస్ సిలిండర్ ధరపై సబ్సిడీ కోసం 60కోట్ల నిధులు,ముస్లిం సోదరుల అభివృద్ధి కోసం 220 కోట్ల నిధులు మంజూరు చేశామని మొత్తంగా 480 కోట్ల నిధులు మంజూరు చేశామని అన్నారు.కౌశిక్ రెడ్డే పెద్ద లంగ,అందుకే హుజూరాబాద్ పరువు తీస్తున్నాడు.ఎమ్మెల్సీ గా విప్ గా హుజూరాబాద్ అభివృద్ధికి ఏం చేశావో చర్చకు సిద్ధమా?కౌశిక్ రెడ్డి మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని నోటికి వచ్చినట్టు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.కేసీఆర్ ఇంట్లోకెళ్లి,కౌశిక్ రెడ్డి ఇంట్లోకెళ్లి చెక్కులు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కళ్యాణ లక్ష్మి చెక్కులు పంచే క్రమంలో ప్రోటోకాల్ గురించి నీతులు చెప్పే కౌశిక్ రెడ్డి,సీఎం రేవంత్ రెడ్డి బొమ్మ లేకుండా పంచడం ప్రోటోకాల్ ఆ అని ప్రశ్నించారు? సీఎం రేవంత్ రెడ్డి అంటే కౌశిక్ రెడ్డికి భయమని అందుకే ఫోటో పెట్టడానికి కూడా వెనుకడుగు వేస్తున్నాడని అన్నారు. మాట్లాడితే కేసులు పెడుతున్నారని చెప్పే కౌశిక్ రెడ్డి తనపై ఉన్న కేసులు ఏ రకంగా పెట్టారో ఆలోచించుకోవాలని,అధికారులను బెదిరించడం,మీడియా వారిని కొట్టడం,గవర్నర్ ని తిట్టడం,పోలీస్ స్టేషన్ పై బాంబులేస్తా అని బెదిరించడం,ఇసుక వ్యాపారులను బెదిరించడం,క్వారీ వ్యాపారిని బెదిరించడం ఇలాంటి చర్యల వల్ల పోలీసులు చట్టప్రకారంగా కేసులు చేస్తున్నారని అన్నారు.హుజూరాబాద్ ఎమ్మెల్యే అంటే ఛి కౌశిక్ రెడ్డా మీ ఎమ్మెల్యే అనే స్థాయికి తీసుకువచ్చావని జనం అనుకుంటున్నారని అన్నారు.ఇకనైన ప్రజలకు సేవ చేయాలని కోరారు. లొట్టపీసు కేసులో కేటీఆర్ కు ఎందుకంత భయం..: కేసుల విచారణ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మేకపోతు గంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారని పైకి కేసులంటే భయం లేదు అని చెప్తూనే లోలోపల తెగ హైరానా పడుతున్నారని,ఫార్ములా ఈ కార్ రేసింగ్ లో ప్రభుత్వ అనుమతి లేకుండా క్యాబినెట్ నిర్ణయం లేకుండా సొంతంగా 50 కోట్ల పైచిలుకు ధనాన్ని పంపడం చట్టవిరుద్ధం కాదా అని ప్రశ్నించారు. ఇదే కేసులో కేటీఆర్ విచారణకు హాజరైనప్పుడు లొట్టపీస్ అని అభివర్ణించాడని ఇప్పుడు గవర్నర్ కేసుకు అనుమతిస్తే ఎందుకు భయపడుతున్నారని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు స్కీముల పేరిట అతిపెద్ద స్కాములు చేశారని వాటి స్కాములు ఒక్కొ క్కటిగా బయటపడుతుంటే ఇప్పుడు భయపడు తున్నారని అన్నారు. బండి,ఈటెల అభివృద్ధికి సహకరించండి. ప్రణవ్..: బీజేపీ నాయకులు బండి సంజయ్,ఈటెల రాజేందర్ఒకరినొకరు మాట్లాడుకోవడం కాదనిహుజూరాబాద్ అభివృద్ధి కి సహకరించాలని ప్రణవ్ కోరారు ఇద్దరు ఎంపీలుగా ఉండి హుజూరాబాద్ అభివృద్ధికి ఏంచేశారో తెలుపాలని,మతం పేరు చెప్పి రాజకీయాలు చేయడం కాదని దేవుడంటే అందరికి భక్తి అని అన్నారు.బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి వర్గం,సుమారు 100 మంది ఎంపీలు మద్దతు పలుకగా ఇక్కడున్న 8 మంది బీజేపీ ఎంపీలు మాత్రం సహకరించట్లేదని అన్నారు ఆరోగ్య శ్రీ 10లక్షలకు పెంపు, అభివృద్ధి పథకాలు ప్రజా ఆశీర్వాదం పొందాయి అన్నారు.గ్రామాల్లోకి వెళ్ళినప్పుడు ఇందిరమ్మ ఇళ్ళు కట్టుకున్న మహిళల కళ్ళల్లో ఆనందం వెల్లివిరుస్తుందని ఇది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని మరోసారి రుజువైందని అన్నారు. కార్యకర్తలందరూ సమష్టిగా పనిచేసి హుజూరాబాద్ నుండి అధిక సర్పంచ్ స్థానాలు గెలిచేలా కృషి చేయాలని కార్యకర్తలను కోరారు.

# చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు ఎంజాయ్ మెంట్ సర్వేపై సమీక్షా

**జయశంకర్ భూపాలపల్లి,తెలంగాణ దిశ:** చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పంటకాలువలకుభూసేకరణ, ఎంజాయ్‌మెంట్ సర్వే ప్రగతిపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్, మెగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ పంట కాలువలు నిర్మాణానికి ఎంత భూమి అవసరం ఉంది, ఎంత మంది రైతుల భూములు కోల్పోతున్నారు, ఎన్ని ఎకరాలు అవసరం అవుతుందనే అంశాలపై సమగ్రంగా వివరించారు. ప్రాజెక్టు ప్రగతిపై ప్రవారం సమీక్ష ఉంటుందని గత వారం సమీక్షలో చేసిన సూచనల మేరకు, ఈ వారం వరకు సాధించిన పురోగతిని సమీక్షించారు. సర్వేలో ప్రభావిత గ్రామాలు, సర్వే నంబర్లు, రైతుల వారీగా భూ వివరాలు, పంటల సాగుపై స్పష్టమైన అవగహన కలిగి ఉండాలని సూచించారు.

పంట కాలువల నిర్మాణానికి ఎలాంటి ఆటంకాలు లకుండా వేగంగా సాగేందుకు, అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వ యంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలె క్టర్ మయాంక్ సింగ్, ఎస్డీసి రమేష్, ఇరిగేషన్, మహదేవపూర్, కా టారం, మల్హార్, మహా ముత్తారం మండలాల తహసీల్దార్లు, మెగా కంపెనీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యం భారిన పడిన బాధితులకు అండగా ఎల్వోసి

**జగిత్యాల,తెలంగాణ దిశ:**జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని తుంగూరు గ్రామానికి చెందిన ఉయ్యాల సుజాత అనారోగ్యంతో బాధపడుతూ నరాల సంబంధిత వ్యాధితో బాధపడు తూ వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ ఉండగా విషయాన్ని రంగంపేట గ్రామకాంగ్రెస్ నాయకులు, డ్రైవర్ శేఖర్ జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌దృష్టికి తీసుకురాగా ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా నిమ్స్‌లో శస్త్ర చికిత్స నిమిత్తం 3లక్షల రూపాయల ఎల్వోసి ని సుజాత కు హైదరాబాదలో జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్ అందజేశారు. ఎల్వోసి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కు సుజాత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# అంబేడ్కర్ ఓపెన్ డిగ్రీ తరగతులు ప్రారంభం

**మంథని,తెలంగాణ దిశ:**మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బిఆర్అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో మొదటి సంవత్సరం ప్రవే శం పొందిన విద్యార్థులకు మరియు ద్వితీయ తృతీయ సంవత్సరం లో చదువుతు న్న విద్యార్థులకు ఈనెల 23 నుండి తరగతులు ప్రారంభిస్తున్నట్లు అభ్యాసకుల సహాయ కేంద్రం సమన్వయకర్త కర్నాటి కృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ హెూజా తెలిపారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ప్రవేశం పొందిన విద్యార్థులు అందరూ కూడా తప్పనిసరిగా ఈ నెల 23 నుండి తరగతులకు హాజరుకా వలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు కళాశాల లో గల అభ్యా సకుల సహాయ కేంద్రాన్ని గాని లేదా మొబైల్ నెంబర్ 7382929649లో సంప్రదించలన్నారు.


## PUBLIC NOTICE

I, Sarsam Vinay Vardhan Reddy, S/o Sarsam Agi Reddy, R/o H.No. 18-4-346, Aliyabad, Hyderabad, Telangana, hereby declare: **My son's name is wrongly recorded in his documents.** His name appears as **SARSAM SACHRITH REDDY** in his **Aadhaar Card (No. 9811 5121 5052)** and **Birth Certificate.** We have decided to change his name from **SARSAM SACHRITH REDDY to SARSAM ANSHRITH REDDY.**

Henceforth, he shall be known as **SARSAM ANSHRITH REDDY** for all official and legal purposes. Any objections may be submitted to the concerned authorities. The above facts are true to the best of my knowledge and belief.

**Deponent:**
**Sarsam Vinay Vardhan Reddy**
**Cell : 9030500507**

# మీరు రోజూ తాగే టీ, కాఫీలలో వీటిని కలిపి తాగండి..



రోజూ చాలా మంది ఉదయం నిద్ర లేచినప్పటి నుంచి మళ్లీ రాత్రి నిద్రించే వరకు కూడా టీ లేదా కాఫీలను తెగ తాగేస్తుంటారు. అయితే టీ, కాఫీలను మోతాదులో తాగితే ఆరోగ్యకరమే అయినప్పటికీ వీటిని మరీ అతిగా సేవిస్తే మాత్రం ఆరోగ్యానికి హాని జరుగుతుంది. టీ, కాఫీలను అతిగా సేవించడం వల్ల అనేక అనర్థాలు సంభవిస్తాయి. అయితే ఇలా జరగకుండా టీ, కాఫీలను తాగాలంటే మీరు రోజూ తాగే వాటిలో పలు మసాలా దినుసులను కలుపుకోవాలి. ఇవి మన వంట ఇంట్లోనే ఉంటాయి. మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మీరు రోజూ తాగే టీ లేదా కాఫీలలో ఈ మసాలా పదార్థాలను కలిపి తాగితే రుచికి రుచి లభించడంతోపాటు ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు. ఈ మసాలా పదార్థాలను టీ లేదా కాఫీలలో కలపడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. ఆరోగ్యంగా కూడా సరిగ్గా ఉంటుంది.

అల్లం, దాల్చిన చెక్క..: మీరు రోజూ తాగే టీ లేదా కాఫీలో అల్లం కలిపి తాగండి. అల్లాన్ని వేసి అవి తయారు చేసి తాగండి. అల్లంలో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ లక్షణాలు ఉంటాయి. ఇవి రోగాల నుంచి మనల్ని రక్షిస్తాయి. ముఖ్యంగా అల్లంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. దీని వల్ల శరీరం ఇన్ఫెక్షన్లు, వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడుతుంది. సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. దాల్చిన చెక్కను కూడా టీ, కాఫీలలో కలిపి సేవించవచ్చు. దీన్ని మరిగించాల్సిన పనిలేదు. కాస్త పొడి వేసుకుని కలిపి తాగినా చాలు, ప్రయోజనం ఉంటుంది. దాల్చిన చెక్కలోనూ యాంటీ ఆక్సిడెంట్లు అధికంగానే ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తాయి. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దాల్చిన చెక్కలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు కూడా ఉంటాయి. ఇవి నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. కనుక ఆర్థరైటిస్ నొప్పులు ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

పుదీనా ఆకులు..: పుదీనా ఆకులను కూడా టీ లేదా కాఫీలో వేసి మరిగించి తాగవచ్చు. పుదీనా ఆకుల్లో మెంథాల్ ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థకు దోహదం చేస్తుంది. వ్యాధులు రాకుండా మనల్ని రక్షిస్తుంది. పుదీనాను తీసుకుంటే జీర్ణక్రియ సైతం మెరుగు పడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనంలభిస్తుంది.

ఆయుర్వేద పరంగా తులసికి ఎంతో ప్రాధాన్యత ఉంది. తులసి ఆకుల్లో మన రోగ నిరోధక శక్తిని పెంచే గుణాలు ఉంటాయి. కనుక టీ లేదా కాఫీలో తులసి ఆకులను వేసి మరిగించి తాగవచ్చు. ఈ పానీయాలను సేవిస్తే రోగ నిరోధక శక్తి పెరిగి వ్యాధులు రాకుండా ఉంటాయి. అలాగే గులాబీ పువ్వుల రెక్కలతోనూ టీ, కాఫీ తయారు చేసి తాగవచ్చు. వీటిల్లో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. వ్యాధులు రాకుండా చూస్తాయి.

యాలకులు..: యాలకులతోనూ టీ లేదా కాఫీ తయారు చేసి తాగవచ్చు. ఈ పానీయాలు ఇలా చేస్తే ఎంతో రుచిగా ఉండడమే కాదు, ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. యాలకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. వ్యాధులు రాకుండా రక్షిస్తాయి. అలాగే సోంపు గింజలను కూడా టీ లేదా కాఫీలో వేసి మరిగించి తీసుకోవచ్చు. వీటిల్లో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి జీర్ణశక్తిని మెరుగు పరుస్తాయి. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. దీంతో ఇమ్యూనిటీ పెరుగుతుంది. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. ఇలా పలు రకాల మసాలా పదార్థాలను మీరు రోజూ తాగే టీ, కాఫీలలో వేసి మరిగించి తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది.

# రోజూ తేనెను తింటే ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసా..?



అన్ని కాలాల్లాగే వేసవి కాలంలోనూ మనకు అనేక అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. కారం, మసాలాలు అధికంగా ఉండే ఆహారాలను తినకూడదు. ఒక వేళ తింటే జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా అసిడిటీ, కడుపులో మంట వస్తుంటాయి. ఇవే కాకుండా పలు ఇతర అనారోగ్య సమస్యలు కూడా మనకు వేసవిలోవస్తుంటాయి. అందువల్ల ఈ సీజన్‌కు తగినట్లుగా మనం ఆహారాలను తింటూ ఉండాలి. మనం తినే ఆహారాలు మన ఆరోగ్యాన్ని పరిరక్షించేవి కూడా అయి ఉండాలి. దీంతో ఓవైపు అనారోగ్య సమస్యలను తప్పించుకుంటూనే మరోవైపు పోషకాలను కూడా పొందవచ్చు. ఇక వేసవిలో తీసుకోవాల్సిన ఆహారాల్లో తేనె కూడా ఒకటి. వేసవిలో మన శరీరం సహజంగానే వేడికి గురవుతుంది. దీని బారి నుంచి తప్పించేందుకే కాక ఈ సీజన్‌లో తేనెను తీసుకోవడం వల్ల మనం అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

చర్మ సంరక్షణ..: వేసవి కాలంలో రోజూ తేనెను ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. తేనె మన శరీరాన్ని చల్లబరుస్తుంది. ఒక గ్లాస్ నీటిలో కాస్త తేనె కలిపి తాగితే శరీరంలోని వేడి బయటకు పోయి శరీరం చల్లగా మారుతుంది. వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎండ దెబ్బ తగలకుండా జాగ్రత్త పడవచ్చు. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. ఉదయం ఈ నీళ్లను సేవిస్తే రోజంతా యాక్టివ్‌గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. ఎంత పనిచేసినా అలసట రాదు. నీరసం కూడా ఉండదు. ఇక ఈ సీజన్‌లో మన శరీరం పొడిబారిపోతుంది. కొందరికి చర్మం ఈ సీజన్‌లోనే పగులుతుంది. అలాంటి వారు తేనెను తీసుకుంటే ఉపశమనం లభిస్తుంది. తేనె చర్మానికి సహజసిద్ధమైన మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది. దీంతో చర్మం ఎల్లప్పుడూ తేమగా ఉంటుంది. పొడిబారదు, పగలదు. తేనెతో ఫేస్ ప్యాక్‌లు కూడా వేసుకోవచ్చు. దీంతో ముఖం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తుంది. ముడతలు, మచ్చలు తగ్గిపోతాయి.

నిద్రలేమి..: రాత్రి పూట మీకు నిద్ర సరిగ్గా పట్టడం లేదా.. అయితే తేనెను తీసుకుంటూ ఉంటే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. తేనెలో ట్రిప్టోఫాన్ అనే అమైనో యాసిడ్ ఉంటుంది. అందువల్ల తేనెను తీసుకుంటే ఇది మన శరీరంలో సెరొటోనిన్, మెలటోనిన్‌గా మారుతుంది. ఇది నిద్రను ప్రోత్సహించే హార్మోన్. కనుక రాత్రి పూట తేనెను తీసుకుంటే మైండ్ రిలాక్స్ అయి చక్కగా నిద్ర వస్తుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. తేనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. అందువల్ల తేనె మనల్ని బ్యాక్టీరియా, వైరస్‌ల నుంచి రక్షిస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో శరీరం వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ఇన్ఫెక్షన్లు తగ్గేలా చేస్తుంది.

అధిక బరువుకు..: తేనెలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని వాపులు, నొప్పుల నుంచి రక్షిస్తాయి. చర్మ కణాలు డ్యామేజ్ అవకుండా చూస్తాయి. దీంతో సూర్యుని నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల బారి నుంచి రక్షణ లభిస్తుంది. తేనె వల్ల శరీరం హైడ్రేటెడ్‌గా మారుతుంది. కోల్పోయిన ద్రవాను తిరిగి పొందుతుంది. వేసవిలో ఇది ఎంతో మేలు చేస్తుంది. శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటుంది. ఎండ దెబ్బ తగలదు. అలాగే అధిక బరువును తగ్గించడంలోనూ తేనె అద్భుతంగా పనిచేస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే గోరు వెచ్చని నీటిని ఒక గ్లాస్ తీసుకుని అందులో రాస్త తేనె వేసి కలిపి తాగుతుంటే శరీరంలోని కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. గొంతు సమస్యలు ఉన్నవారు తరచూ తేనెను తీసుకుంటుంటే సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది.



# పురుషుల్లో శృంగార సామర్థ్యాన్ని పెంచే ఔషధం ఇది..

అరటి పండ్లు అంటే చాలా మందికి ఇష్టమే. ఈ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. ఈ పండ్లను చాలా మంది ఇష్టంగా తింటారు. ధర కూడా తక్కువగానే ఉంటుంది. అరటి పండ్లలోనూ అనేక వెరైటీలు ఉంటాయి. అయితే కేవలం అరటి పండ్లే కాదు.. అరటి పువ్వు కూడా మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అరటి పువ్వును కొందరు కూరగా వండుకుని తింటుంటారు. ఇది ఎంతో రుచిగా ఉంటుంది. అరటి పువ్వులో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. అరటి పువ్వును ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటి పువ్వులో విటమిన్లు ఎ, సి, ఇ ఉంటాయి. పొటాషియం, క్యాల్షియం, మెగ్నిషియం, ఐరన్, జింక్ సమృద్ధిగా ఉంటాయి.

కంటి చూపు సమస్యకు..: అరటి పువ్వులో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. కళ్ల సమస్యలను తగ్గిస్తుంది. కళ్లలో శుక్లాలు రాకుండా చూస్తుంది. అలాగే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. చర్మాన్ని సంరక్షిస్తుంది. అరటి పువ్వులో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఇన్‌ఫెక్షన్లు రాకుండా చూస్తుంది. ఈ పువ్వులో ఉండే విటమిన్ ఇ చర్మాన్ని రక్షిస్తుంది. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. అరటి పువ్వులోని విటమిన్ ఇ పురుషులకు ఎంతో మేలు చేస్తుంది. తరచూ అరటి పువ్వును తింటే పురుషుల్లో శృంగార సామర్థ్యం పెరుగుతుంది. శృంగారంలో చురుగ్గా పాల్గొంటారు. ఒత్తిడి, ఆందోళన, నీరసం, అలసట తగ్గుతాయి.

ఎముకల ఆరోగ్యానికి..: అరటి పండు కన్నా అరటి పువ్వులోనే పొటాషియం అధిక మొత్తంలో ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. రక్త ప్రసరణ సరిగ్గా అయ్యేలా చేస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ నియంత్రణలో ఉంటుంది. బీపీ ఉన్నవారు తరచూ అరటి పువ్వును తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. అరటి పువ్వులో ఉండే క్యాల్షియం ఎముకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ పువ్వులోని మెగ్నిషియం కండరాల పనితీరుకు సహకరిస్తుంది. కండరాల నొప్పుల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య ఉన్నవారు తరచూ అరటి పువ్వును తింటే మేలు జరుగుతుంది. అరటి పువ్వులో ఉండే ఐరన్ రక్తం తయారయ్యేలా చేస్తుంది. దీంతో రక్తహీనత తగ్గుతుంది. ఈ పువ్వులోని జింక్ రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. శిరోజాలు, గోర్లకు సంరక్షణను అందిస్తుంది.

జీర్ణ వ్యవస్థకు..: అరటి పువ్వులో క్వర్సెటిన్, కాటెకిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ వల్ల శరీరానికి కలిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులురాకుండా అడ్డుకోవచ్చు. అరటి పువ్వులో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. అరటి పువ్వును తరచూ తింటే జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. మలబద్ధకం తగ్గుతుంది. ఈ పువ్వులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు షుగర్‌లెవల్స్‌నతగ్గిస్తాయి. టైప్ 2 డయా బెటిస్ ఉన్నవారు తరచూ ఈ పువ్వును కూరగా వండుకుని తింటే ఎంతో మేలు జరుగుతుంది. దీంతో డయాబెటిస్ నియంత్రణలో ఉం టుంది. అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారికి కూడా ఈ పువ్వు ఎంతో మేలు చేస్తుంది. దీంతో రక్త నాళాల్లో ఉండేఅడ్డంకులుతొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇలాఅరటి పువ్వుతోఅనేకలాభాలను పొందవచ్చు.

# తక్షణ శక్తికి చెరకు రసం



కూల్‌డ్రింక్స్‌కి బదులు చెరకు రసం తాగితే ఎంతో మేలు. చెరకు రసం అలసట, నిస్సత్తువను తగ్గించి తక్షణ శక్తిని అందిస్తుంది. చెరకులో పిండిపదార్థాలు, ఫైబర్, పొటాషియం, జింక్, ఫాస్ఫరస్, క్యాల్షియం, ఐరన్ లాంటి మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. విటమిన్–ఎ, బి, సి కూడా మెండుగా ఉంటాయి. దీంతో చెరకు రసం క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరంలో ప్రొటీన్ స్థాయిలు పెరుగుతాయి.

మూత్రపిండాల ఆరోగ్యానికి కూడా మంచిది. అలాగే క్రమం తప్పకుండా చెరకు రసం తాగితే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇందులోని ఫ్లేవనాయిడ్స్, యాంటీఆక్సిడెంట్లు, ఇతర ఫెనోలిక్ కాంపౌడ్స్ వృద్ధాప్య ఛాయలు రాకుండా అడ్డుకుంటాయి.

చెరకు రసం కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

ఎక్కువ వద్దు: అయితే కొంతమంది చెరకురసం ఆరోగ్యానికి మేలు చేస్తుందని.. ఎక్కువగా తాగుతారు. ఒకేసారి రెండు గ్లాసుల కంటే ఎక్కువ చెరకు రసం తాగితే.. ఆరోగ్యానికి హాని జరిగే ప్రమాదం ఉంది. చెరకు రసం అధికంగా తీసుకోవడం వల్ల విరేచనాలు, మలబద్ధకం, దయాబెటిస్ వచ్చే ప్రమాదం ఉంది. అలాగే 20 నిమిషాల కంటే ఎక్కువసేపు నిల్వ ఉంచింది తాగకూడదు. ఒకవేళ తాగితే శరీరానికి మంచిది కాదు. నిల్వ ఉన్న చెరుకురసం ఆక్సీకరణ చెంది, కడుపు నొప్పి, వాంతులు, కళ్లు తిరగడం వంటి సమస్యలకు కారణమవుతుంది. కాబట్టి తాజాగా చేసిన చెరకు రసం తాగడం మంచిది. చెరకు రసంలో పొలికోసనాల్ అధికంగా ఉంటాయి. పొలికోసనాల్ అధికంగా ఉండటం వల్ల నిద్రలేమి సమస్య వచ్చే అవకాశం ఉంది. ఈ సమస్య ముదిరితే..

మానసిక సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. చెరకు రసంలో కేలరీలు, చక్కెర పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎక్కువగా తీసుకుంటే బరువు త్వరగా పెరుగుతారు. బరువును అదుపులో ఉంచుకోవాలంటే.. రోజుకు ఒక గ్లాసు చెరకు రసం మాత్రమే తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చెరకులో ఉండే పోలికోసనాల్ రక్తాన్ని పలుచగా చేస్తాయి. దీని వల్ల రక్తం గడ్డకట్టదు.

# రోజూ కొబ్బరినూనెను తీసుకుంటే ఇన్ని లాభాలు ఉన్నాయా..?

కొబ్బరినూనెను చాలా మంది జుట్టు సంరక్షణ కోసం ఉపయోగిస్తుంటారు. కొబ్బరినూనె శిరోజాలకు ఎంతో మేలు చేస్తుంది. కొబ్బరినూనెను రాయడం వల్ల జుట్టు మృదువుగా మారుతుంది. కాంతివంతంగా తయారవుతుంది. శిరోజాలు సహజసిద్ధమైన నిగారింపును సొంతం చేసుకుంటాయి. చుండ్రు తగ్గుతుంది. జుట్టు చివర్లు చిట్లిపోవడం నుంచి బయట పడవచ్చు. శిరోజాలకు చక్కని పోషణ లభించి ఒత్తుగా, దృఢంగా పెరుగుతాయి. అయితే వాస్తవానికి కొబ్బరినూనె మనకు కేవలం శిరోజాల సంరక్షణకే కాదు, పలు ఇతర ఆరోగ్య ప్రయోజనా లకు కూడా పనిచేస్తుంది. కొన్ని ప్రాంతాల వాసులు కొబ్బరినూనెను సేవిస్తుంటారు. కొబ్బరినూనెలో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. కొబ్బరినూనెను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక పోషకాలను పొందవచ్చు. పలు వ్యాధుల నుంచి బయట పడవచ్చు.

అన్ని రకాల చర్మ సమస్యలకు..: బాగా పండిన కొబ్బరి నుంచి నూనెను తీస్తారు. కొబ్బరికాయలు వాస్తవంగా చెప్పాలంటే పండ్ల జాతికి చెందుతాయి. కొబ్బరి నూనె చర్మాన్ని సహజసిద్ధంగా తేమగా మారుస్తుంది. మీరు రోజూ తినే ఆహారంలో ఒక టీస్పూన్ కొబ్బరినూనెను చేర్చుకుంటే అనేక లాభాలు కలుగుతాయి. కోల్డ్ ప్రెస్డ్ విధానంలో తయారు చేసిన కొబ్బరినూనెలో పోషకాలు అధికంగా ఉంటాయి. రిఫైన్ చేయబడిన కొబ్బరినూనెను ఉపయోగించకూడదు. కొబ్బరినూనెలో యాంటీ ఆక్సిడెంట్లు, పాలిఫినాల్స్, విటమిన్ ఇ అధికంగా ఉంటాయి. ఈ నూనెలో మీడియం చెయిన్ ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. కొబ్బరినూనె యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబి యల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల కొబ్బరినూనెను వాడితే అన్ని రకాల చర్మ సమస్యలు తగ్గుతాయి.

పోషకాలు అధికం..: శిరోజాల సంరక్షణకు కొబ్బరినూనె ఎంతో ఉపయోగపడుతుంది. కొబ్బరినూనెను వాడితే జుట్టుకు కలిగే నష్టాన్ని నివారించవచ్చు. దంతాలు, చిగుళ్ల సంరక్షణకు కూడా కొబ్బరినూనె పనిచేస్తుంది. 1 టేబుల్ స్పూన్ (11 గ్రాములు) కొబ్బరినూనె ద్వారా



సుమారుగా 99 క్యాలరీల శక్తి లభిస్తుంది. 11 గ్రాములు కొవ్వు, 9.5 గ్రాముల శాచురేటెడ్ కొవ్వులు, 0.7 గ్రాముల మోనో అన్‌శాచు రేటెడ్ కొవ్వులు, 0.2 గ్రాముల పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు లభిస్తాయి. కొబ్బరినూనెలో ఉండే మీడియం చెయిన్ ఫ్యాటీ యాసిడ్లు యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్ల గజ్జి, తామర, సోరియాసిస్ వంటి చర్మ సమస్యలకు కొబ్బరినూనె అద్భుతంగా పనిచేస్తుంది.

గుండె ఆరోగ్యానికి..: రోజూ రాత్రి పూట నిద్రకు ముందు ఒక టీస్పూన్ కొబ్బరినూనెను సేవిస్తుండాలి. ఇది సహజసిద్ధమైన లాక్సేటివ్‌గా పనిచేస్తుంది. దీంతో మరుసటి రోజు సుఖ విరేచనం అవుతుంది. జీర్ణాశయంలో ఉండే వ్యర్థాలు, టాక్సిన్లు సులభంగా బయటకు పోతాయి. పెద్ద పేగు శుభ్రంగా మారుతుంది. మలబద్ధకం తగ్గుతుంది. అలాగే కొబ్బరినూనెను తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణక్రియ సాఫీగా సాగుతుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ, అజీర్తి ఉండవు. కొబ్బరినూనెలో ఉండే అన్ శాచురేటెడ్ కొవ్వులు కొలెస్ట్రాల్‌ను తగ్గించేందుకు పనిచేస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

# టీచర్ల వేధింపులతో టెన్త్ విద్యార్థి ఆత్మహత్య..!




## హెడ్‌మాస్టర్ సహా ముగ్గురు ఉపాధ్యాయులపై వేటు

న్యూఢిల్లీ: పాఠశాలలో ఉపాధ్యాయుల వేధింపులు భరించ లేక విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకున్నది. స్కూల్ హెడ్‌మాస్టర్ సహా ముగ్గురు ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం సస్పెండ్ చేసింది. పోలీసు విచారణకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేసింది. 16 ఏండ్ల శౌర్య పాటిల్ అనే విద్యార్థి ఢిల్లీలోని సెయింట్ కొలంబో స్కూల్‌లో పదో తరగతి చదువుతున్నాడు. అయితే ఈ నెల 18 ఢిల్లీలోని మెట్రో స్టేషన్ పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. టీచర్ల నుంచి అవమానాలు, వేధింపులు తట్టుకోలేక ఉసురు తీసుకుంటున్నానని, వారిపై చర్యలు తీసుకోవాలని తన సూసైడ్ నోట్‌లో విజ్ఞప్తి చేశాడు. 'అమ్మా నన్ను క్షమించు. స్కూల్ సిబ్బంది వేధింపులకే నేనీ పని చేస్తున్నా. మరణించాక నా అవయవాలు ఏమైనా పనికి వస్తే వాటిని అవసరమైన వారికి అమర్చండి. అమ్మా.. నీ హృదయాన్ని చాలాసార్లు బాధపెట్టా. ఇప్పుడు ఆఖరిసారిగా చేస్తున్నా' అంటూ సూసైడ్ నోట్‌లో పేర్కొన్నాడు. దీంతో విద్యార్థి తండ్రి ప్రదీప్ పాటిల్ తన కుమారుడి బలవన్మరణానికి స్కూల్ హెడ్‌మాస్టర్ (క్లాస్ 5 నుంచి 10 వరకు) అపరాజిత పాల్, ఉపాధ్యాయులు జూలీ వర్గీస్, మను కల్రా, యుక్తి అగర్వాల్ మహాజన్ కారణమంటూ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎఫ్ఐఆర్ నమోదుచేశారు. ఈ నేపథ్యంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న హెడ్‌మాస్టర్‌తోపాటు ముగ్గురు ఉపాధ్యాయులను స్కూల్ ప్రిన్సిపల్ సస్పెన్షన్ వేటు వేశారు. మీపై ఎఫ్ఐఆర్ నమోదయింది. ఆరోపణల తీవ్రత దృష్ట్యా మీమ్మల్ని తక్షణమే సస్పెండ్ చేస్తున్నామని తెలిపారు. విచారణకు అందుబాటులో ఉండాలని, విచారణ ముగిసే వరకు స్కూల్‌కు రావడం కానీ, విద్యార్థులు, సిబ్బంది, పేరెంట్స్‌తో మాట్లాడటం కానీ చేయవద్దని స్పష్టం చేశారు.

# ఆ ఇద్దరు మంత్రుల పోస్టులు ఊస్టేనా!

హైదరాబాద్: ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఉప ఎన్నిక జరిగింది. ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఈ గెలుపు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి సంజీవనిగా మారింది. ఫలితంగా ముఖ్యమంత్రి రేవంత్ స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకోగలుగుతున్నారు. పార్టీ మీద పట్టు పెంచుకున్నారు. పార్టీ హై కమాండ్ కూడా ఆయనకు ఫుల్ సపోర్ట్ చేస్తోంది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ గెలవడం.. ఇద్దరు మంత్రుల పోస్టులను ఊస్ట్ అయ్యేలా చేస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం అందరి మంత్రులకు అప్పగించింది. అయితే ఇందులో దక్షిణ తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఇద్దరు మంత్రులు సరిగ్గా పనిచేయలేదు. కార్యకర్తలకు అందుబాటులో లేరు. పైగా టచ్ మీ నాట్ అన్నట్టుగా వ్యవహరించారు. సదరు మంత్రుల పనితీరుపట్ల అధిష్టానానికి ఇంటలిజెన్స్ వర్గాలు నివేదిక అందించినట్లు తెలుస్తోంది. పైగా ఆ ఇద్దరు మంత్రులు తమకు కేటాయించిన డివిజన్లలో చుట్టపుచూపుగా వచ్చి ప్రచారం చేశారు. సీరియస్ ఎఫర్ట్ పెట్టలేదని ఇంటెలిజెన్స్ వర్గాలు చెబుతున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆగ్రహానికి గురైన పార్టీ హై కమాండ్ వారిని వివరణ ఇవ్వాలని అడిగినట్టు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ప్రచార బాధ్యతలను కాంగ్రెస్ పార్టీ అందరికీ అప్పగించింది. ఒక్కో డివిజన్ కు ఇద్దరు మంత్రులను ఇన్చార్జులుగా నియమించింది. ఇన్చార్జిలంతా తమ జిల్లాలలో.. నియోజకవర్గాలలో నాయకులను, ఇతర కార్యవర్గాన్ని తీసుకొచ్చి ఎన్నికల ప్రచారం జరపాలని మీనాక్షి నటరాజన్ ఆదేశించారు. ఆమె ఆదేశాల మేరకు మంత్రులు మొత్తం ప్రచార బాధ్యతలను భుజాలకు ఎత్తుకున్నారు. ఉదయం ఏడు గంటల నుంచి మొదలు పెడితే సాయంత్రం వరకు ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారుఆ ఇద్దరు మంత్రులు అంతంత మాత్రమే పనిచేశారు. పైగా పార్టీలో సీనియర్లుగా ఉన్న తమకు డివిజన్ బాధ్యతలు అప్పగించడం పట్ల వారు నారాజ్ గా వివరించినట్టు సమాచారం. పైగా తమ నియోజకవర్గం నుంచి నాయకులను, లీడర్లను ప్రచారంలో ముందుండేలా చేయలేదని ఆరోపణలు వినిపిస్తుంది. మరోవైపు జూబ్లీహిల్స్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓడిపోవాలని ఆ ఇద్దరు మంత్రులు కోరుకున్నారని హైకమాండ్ కు ఇంటెలిజెన్స్ వర్గాలకు తెలిసింది. నిఘా వర్గాలు ఎప్పటికప్పుడు సమాచారాన్ని మీనాక్షి తో పాటు రేవంత్ రెడ్డికి కూడా అందించాయి. ఇందులో ఒక మంత్రి పార్టీ ఇచ్చిన డబ్బులు పూర్తిస్థాయిలో ఖర్చుపెట్టలేదని.. చాలావరకు మిగిలించుకొని తన జేబులో వేసుకున్నారని విమర్శలు ఉన్నాయి. ఒకవేళ ఈ ఇద్దరు మంత్రులు గనుక తమ వ్యక్తిగత ఎజెండాను పక్కనపెట్టి ముందుకు వెళితే.. ప్రచారం సక్రమంగా చేస్తే మెజారిటీ ఇంకా ఎక్కువగా వచ్చేదని పార్టీ కార్యకర్తలు చెబుతున్నారు. పార్టీ అభ్యర్థి ఓడిపోవాలని కోరుకున్న ఆ ఇద్దరు మంత్రుల పోస్టులు ఊస్ట్ అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. అధిష్టానం వర్తమానం పంపడంతో ఇప్పటికే ఒక మంత్రి ఢిల్లీకి వెళ్లి వివరణ ఇచ్చినట్టు తెలుస్తోంది. మరో మంత్రి హస్తిన వెళ్లడం లేదా మెయిల్ ద్వారా తన వివరణ ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

# యాంటీబయోటిక్స్ వాడవద్దు

### వైద్యులు సూచిస్తేనే వాడాలి

### ఆదిలాబాద్‌లో రిమ్స్ ఆధ్వర్యంలో అవగాహనా రాలీ

**ఆదిలాబాద్,,తెలంగాణ దిశ:**అతిగా యాంటీ బయోటిక్స్ వాడితే ప్రమాదమని వైద్యులు హెచ్చరించారు. తమకు తెలిసిన మందులను వైద్యుల సలహా లేకుండా వాడరాదన్నారు. ఇది ఇతర వ్యాధులకు దారితీస్తుందని అన్నారు. 'ప్రపంచ యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ అవగాహన వారం' ను పురస్కరించుకొని రిమ్స్ మైక్రో బయాలజీ విభాగం, వైద్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీ..రిమ్స్ నుంచి కలెక్టరేట్ చౌరస్తా వరకు కొనసాగింది. అనంతరంరిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ మాట్లాడుతూ.. యాంటీబయోటిక్స్ వాడకం వల్ల ఏర్పడే దుష్పరిణామాలపై అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీ నిర్వహించామన్నారు. అధికంగా యాంటీ బయోటిక్స్ వినియోగంతో ప్రజల ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతుందన్నారు. వైద్యుల సూచనల మేరకు వాటిని వినియోగించాలన్నారు.అయితే ఇది తెలియక ఎవరికి వారుత తమకు తోచిన మందులను వాడేస్తున్నారని అన్నారు. ఇది ప్రమాదమో తెలుసుకో వాలన్నారు. ఈ ర్యాలీలో రిమ్స్ డిప్యూటీ సూపరింటెండెంట్ దీపక్ పుష్కర్, ఎన్‌సీడీ కార్యక్రమాధికారి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం లేబర్ కోడ్‌ను ఉపసంహరించాలి

### ఒంగోలులో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

**ఒంగోలు,తెలంగాణ దిశ:**కేంద్ర ప్రభుత్వం నోటిపై చేసిన లేబర్ కోడ్ ఉత్తర్వులను ఉపసంహరించా లని కోరుతూ ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో బైపాస్ సెంటర్లో నిరసన తెలిపారు. లేబర్ కోడ్ ఉత్తర్వులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి యూనియన్ కార్యదర్శి ఎస్ డి హుస్సేన్ అధ్యక్షత వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులు కార్మిక సంఘాలు ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకిస్తున్న వారి ఆందోళనను పరిగణలోకి తీసుకోకుండా నోట్గి ఉత్తర్వులను ఇవ్వడా న్ని తీవ్రంగాఖండించారు. వెంటనేఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.చాలా సంవత్సరాల క్రితం సాధించుకున్న29 చట్టాలను కలిపి నాలుగు లేబర్ కోడ్లుగా చేశారు. దీని వలన కార్మికులు వేతనాలు కోల్పోవడం సౌకర్యాలు తగ్గిపోవడం లేబర్ ఆఫీస్ జోక్యం లేకపోవడం వంటి చర్యలు జరుగుతాయి అంతిమంగా కార్మికులు నష్టపోతారు. కాబట్టి వెంటనే లేబర్ కోడ్లను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కే తిరుపతయ్య వెంకటేశ్వర్లు సిహెచ్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ తప్పదా



**విశాఖపట్టణం,తెలంగాణ దిశ:**ఆంధ్రప్రదేశ్ లో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణఅంశం మరోసారి తెరపైకి వస్తోంది. ఎన్నివేల కోట్లు తెచ్చి పోసినా లాభాలు రాకుండా తెల్లఏనుగులా మారితే ఎంత కాలం అని భరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నేరుగా వ్యాఖ్యానించడం చర్చనీయాంశమ వుతోంది. సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ ముగింపు సమయంలో మీడియాతో మాట్లాడిన చంద్రబాబు, ప్లాంట్‌ను 'వైట్ ఎలిఫెంట్' అని, ఉద్యోగులు 'ఇంట్లో కూర్చొని జీతాలు తీసుకుంటున్నారు' అని విమర్శించారు. "ప్రభుత్వం ఎప్పటికీ డబ్బు ఇస్తుందా? ఉద్యోగులు కష్టపడి పని చేసి లాభాలు తెచ్చి, ప్రైవేటీకరణకు అడ్డుకట్ట వేయాలి" అని అన్నారు. ఈ మాటలు ప్రైవేటీకరణకు ముందస్తు సంకేతమా అనే చర్చకు కారణమయ్యాయి.వైజాగ్ స్టీల్ ప్లాంట్ గత కొన్ని సంవత్సరాలుగా నష్టాల్లో మునిగిపోయింది. 2024లో రూ.4,000 కోట్లు నష్టం వచ్చింది. కేంద్రం ఫిబ్రవరి 2025లో రూ.11,440 కోట్ల ప్యాకేజీ ప్రకటించింది. ప్రైవేటీకరణ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసి ఆపేసింది. కేంద్రం రఇచ్?చన ప్యాకేజీతో ప్లాంట్ బతికిందని ఇక ప్రైవేటీకరణ లే లేనట్లేనన్నారు. కానీ ఆ తర్వాత కూడా స్టీల్ ప్లాంట్ పరిస్థితి మెరుగుపడలేదు. ఉద్యోగులు పని చేయడం లేదన్న నివేదికలు ఉండటంతోనే చంద్రబాబు ఇలా వ్యాఖ్యానించారని చెబుతున్నారు. ఆ అనుమానాలను నిజం చేస్తూ.. ఉత్పత్తి ఆధారితంగా జీతాలు చెల్లిస్తామన్న ఉత్తర్వులు స్టీల్ ప్లాంట్ యాజమాన్యం జారీ చేసింది. నవంబర్ జీతాలు ప్రొడక్షన్ టార్గెట్‌లకు లింక్ చేశారు. ఇది ఉద్యోగుల్లో భయాన్ని మరింత పెంచింది.చంద్రబాబు ప్లాంట్‌ను ప్రొఫెషనల్‌గా నడపాలని కోరుతున్నారు. ఉద్యోగులు కష్టపడాలని చెప్పడం మేనేజ్‌మెంట్ సంస్కరణలకు సంకేతం అనుకోవచ్చు. కేంద్ర ప్యాకేజీతో ప్రైవేటీకరణ ఆగిపోయింది కానీ.. ఎలా ఎప్పటికీ గాడిన పడకుండా.. నష్టాలు వస్తూంటే..ఎప్పటికప్పుడు నిధఉలు తెచ్చి పూడుస్తారని అర్థం కాదని చంద్రబాబు నేరుగా చెబుతున్నారు. ప్రైవేటు కంపెనీలు పెద్ద ఎత్తున లాభాలు సంపాదిస్తూంటే అన్ని వనరులు ఉండి కూడా ఎందుకు స్టీల్ ప్లాంట్ కు లాభాలు రావడం లేదని చంద్రబాబు ప్రశ్నిస్తున్నారు. అయితే చంద్రబాబు మాటల్ని విపక్షాలు, యూనియన్లు దీన్ని 'ప్రైవేటీకరణకు మార్గం'గా చూస్తున్నాయి. ప్లాంట్‌కు క్యాప్టివ్ మైన్స్ లేకపోవడం వల్లే నష్టాలు వస్తున్నాయని వారంటున్నారు. వాలంటరీ రిటైర్మెంట్ స్కీమ్ ఉద్యోగులను తొలగిం చాలనే ప్లాన్ కూడా చేస్తున్నారని ఉద్యోగ సంఘాలు అనుమానిస్తు న్నాయి. ప్లాంట్ లాభాల్లోకి వస్తే మాత్రమే ప్రైవేటీకరణ ఆగుతుంద న్నట్లుగా చంద్రబాబు మాటలు ఉన్నాయి. అదే పనిగా నష్టాలు వస్తూంటే.. కేంద్రం కూడా నిధులు ఇవ్వదు. అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిట్టల్ లక్షన్నర కోట్లతో ప్లాంట్ పెట్టేందుకు ముందుకు వస్తోంది. ఆ కంపెనీ పూర్తి స్థాయి ప్రైవేటు కంపెనీ. ఆ కంపెనీ వస్తే విశాఖ స్టీల్ ప్లాంట్ కు మరిన్ని సమస్యలు వస్తాయని భావిస్తున్నా రు. ఆ కంపెనీ కోసం స్టీల్ ప్లాంట్ ను నిర్వీర్యం చేస్తారన్న అనుమానా లు కొంత మందిలో వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి సమయంలో ఉద్యోగులు కష్టపడి పని చేసి లాభాల్లోకి తీసుకు వస్తే.. అప్పుడు ఏమీ చేయలేరని అంటున్నారు. ఇప్పుడు స్టీల్ ప్లాంట్ ను కాపాడుకో వాలంటే అది ఉద్యోగుల్లో చేతుల్లోనే ఉందంటున్నారు.

# చురుగ్గా కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ళు



**కొడిమ్యాల,తెలంగాణ దిశ:**కొడిమ్యాల మండలంలో ఇందిరమ్మ ఇల్లు చురుగ్గా కొనసాగుతున్నాయి. కొడిమ్యాల మండలంలో క్లస్టర్ గా విభజించారు ఐదు క్లస్టర్లలో పనులు కొనసాగుతున్నాయి. కొడిమ్యాల మండలానికి మొత్తం 410 ఇందిరమ్మ ఇల్లు రాగ 384 మార్కౌట్ ఇచ్చారు మొదటి క్లస్టర్ హిమ్మత్రావుపేట్ డబ్బు తిమ్మాయపల్లె పేట, నాచుపల్లి, నల్లగొండ,రెండవ క్లస్టర్ చెప్యాల, దమ్మయపేట, గంగారం తండా, సూరంపేట, తిరుమలాపూర్, మూడవ క్లస్టర్ లో నమిలకొండ, తుర్క కాశి నగర్, శ్రీరాముల పల్లె, తిప్పాయపల్లె రాంసాగర్ నాల్గవ క్లస్టర్ లో పూ దూర్, గౌరాపూర్,నరసింహులపల్లి, అప్పారావు పేట,కోనాపూర్, చింతల పల్లె,ఐదవ క్లస్టర్లో కొడిమ్యాల్,కొండాపూర్, రామకృష్ణాపూర్, విభజించారు ఈ క్లస్టర్లలో పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి మొదటి క్లస్టర్లో 80 ఇందిరమ్మ ఇల్లు రెండవ క్లస్టర్లో 54 ఇందిరమ్మ ఇల్లు,మూడవ క్లస్టర్లో 88 ఇందిరమ్మ ఇల్లు, నాలుగవ క్లస్టర్ లో 71ఇందిరమ్మ ఇల్లు, ఐదవ క్లస్టర్ లో 91 ఇందిరమ్మ ఇల్లు మార్కౌట్ ఎంపీడీవో స్వరూప రాణి ఇచ్చారు,అన్ని ఇందిరమ్మ ఇళ్లలో పనులు ప్రగతిలో ఉన్నాయి.



# పరకామణి కేసు.. టార్గెట్ కరణాకర్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డేనా..?

**తిరుమల,తెలంగాణ దిశ:**రెండు కీలక కేసులు. వాటి చుట్టే రచ్చ. తిరుమల శ్రీవారి కొండంత రాజకీయం. అటు పరకామణి చోరీ కేసు..ఇటు కల్తీ నెయ్యి ఇష్యూ..రెండూ పీక్ లెవల్‌కు చేరుకున్నాయి. ఎన్నికలకు ముందు పరకామణి వివాదం రచ్చకెక్కితే..ఎలక్షన్ అయిపోయాక కల్తీ నెయ్యి ఎపిసోడ్ కాక రేపుతూ వస్తోంది. ఫైనల్‌గా రెండు కీలక కేసుల్లో దర్యాప్తు నెక్స్ట్ లెవల్‌కు చేరుకుంటోంది. పరకామణి చోరీ కేసు జఠిలం అవుతోందా? కల్తీ నెయ్యి కేసు లాస్ట్ స్టేజ్‌లో ఉందా? ఈ రెండు కేసుల్లో ఆ ఇద్దరే టార్గెట్టా?రెండు కీలక కేసుల చుట్టూ కొండంత వివాదం అవుతోంది. అసలే కోట్లాది మంది భక్తులు విశ్వసించే తిరుమల శ్రీవారికి సంబంధించిన ఇష్యూస్. ఒకటి పరకామణి చోరీ కేసు. రెండోది కల్తీ నెయ్యి ఘటన. పరకామణి చోరీ కేసు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే పెద్ద వివాదం అయింది. అప్పట్లో అది సెటిల్ అయినా లేటెస్ట్‌గా మూడు నెలల నుంచి పెద్ద చర్చగా కొనసాగుతోంది. పరకామణి చోరీ చేసిన వ్యక్తి ఆస్తుల జప్తు..అతని ఆస్తులపై ఏసీబీ దర్యాప్తు ఇలా రోజుకో డెవలప్‌మెంట్ జరుగుతుండగానే..సాక్షి సీఐ సతీష్ మృతి చెందడంతో కేసు కొత్త టర్న్ తీసుకున్నట్లు అటు సతీష్‌ది ఆత్మహత్య అని వైసీపీ..హత్య అని టీడీపీ డైలాగ్ వార్‌కు దిగుతున్నాయి. టీడీపీ ఓ అడుగు ముందుకేసి వైసీపీ నేతలు భూమన కరుణాకర్‌రెడ్డి, వైవీ సుబ్బారెడ్డే.. సతీష్‌ను చంపించారని కూడా ఆరోపిస్తోంది. ఇంకా పోలీస్ దర్యాప్తు కొనసాగుతుండగానే..సతీష్ డెత్ మిస్టరీ చుట్టూ రాజకీయం రంకెలు వేస్తోంది.మరోవైపు పరకామణి చోరీ కేసులో ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. విచారణకు హాజరయ్యేందుకు వెళ్తుండగా సీఐ సతీష్ కుమార్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంతో..ఈ కేసులో నిందితుడు రవికుమార్‌తో పాటు సాక్షులకు భద్రత కల్పించాలని హైకోర్టు స్పష్టం చేసింది. పరకామణి చోరీ కేసు విచారణ ముగిసే వరకు సాక్ష్యులకు ప్రొటెక్షన్ ఇవ్వాలని ఆర్డర్స్ ఇచ్చింది న్యాయస్థానం. అయితే వైసీపీ నేత భూమన కరుణాకరెడ్డి టార్గెట్‌గానే పరకామణి కేసు కొనసాగుతోందన్న టాక్ వినిపిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి..టీటీడీ పనితీరు బాలేదంటూ పదేపదే మీడియా ముందు వాలిపోతూ ఆరోపణలు, విమర్శలు చేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలోనే గోశాల, విష్ణుమూర్తి విగ్రహం ఇష్యూలో భూమన టీటీడీపై సీరియస్ అలిగేషన్స్ చేశారు. ఆ తర్వాత ఆయనపై కేసులు, నోటీసులు, విచారణ అంటూ హడావుడి నడిచింది. అయితే భూమన ఛైర్మన్‌గా ఉన్న సమయంలోనే పరకామణి కేసును ప్రైవేటు సెటిల్‌మెంట్ చేశారని..నిందితుడు రవికుమార్ ఆస్తుల




విషయంలో ఏదో గోల్‌మాల్ ఉందన్న ఆరోపణలు వ్యక్తం చేస్తోంది టీడీపీ. ఈ క్రమంలోనే సతీష్‌ది ఆత్మహత్య అంటూ భూమన చేసిన వ్యాఖ్యలను కూడా టీడీపీ అస్త్రంగా వాడుకుంటుంది. సతీష్‌ది హత్యా? ఆత్మహత్యా? లేక ఆకస్మిక మరణమా అని పోలీసులు తేల్చకముందే ఆత్మహత్య అని భూమన ఎలా చెప్పగలుగుతున్నారని ప్రశ్నిస్తోంది. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు కూడా పరకామణి కేసుపై రియాక్ట్ అయ్యారు. పరకామణి కేసును నిష్పక్షపాతంగా విచారించాలని ప్రభుత్వానికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు.ఇక తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారంపై కూడా ఇప్పటికీ తీవ్ర దుమారం నడుస్తూనే ఉంది. గత ఎన్నికల తర్వాత వెలుగులోకి వచ్చిన కల్తీ నెయ్యి కేసు ఇప్పటికీ కాక రేపుతోంది. ఇప్పటికే వైవీ సుబ్బారెడ్డి మాజీ పీఏ అప్పన్న అరెస్ట్ అయ్యాడు.

ఆయనను కస్టడీకి తీసుకుని సిట్ విచారించింది. వైవీతో సంబంధం ఎలా ఏర్పడింది? తిరుమల వ్యవహారాలతో మీకేం పని? అంటూ ఆరా తీసినట్లు తెలుస్తోంది. అప్పన్న బ్యాంకు ఖాతాలో రూ. 4.69 కోట్లు ఎలా జమయ్యాయని ప్రశ్నించినట్లు టాక్.తిరుమలకు నెయ్యి సప్లై..ఆర్డర్స్..వాటితో వైవీ సుబ్బారెడ్డికి ఏమైనా ప్రమేయం ఉందా అని కూపీ లాగారాట. ఇక ఇప్పటికే అప్పటి టీటీడీ ఈవో ధర్మారెడ్డిని సిట్ విచారించింది. ఈ క్రమంలోనే వైవీ సుబ్బారెడ్డికి కూడా సిట్ నోటీసులు ఇచ్చింది. అనారోగ్యంగా ఉన్నట్లు వైవీ.. అధికారులకు ఇన్ఫామ్ చేయడంతో..సిట్ అధికారులు హైదరాబాద్‌లోని ఆయన ఇంటికే వెళ్లి విచారించాలని నిర్ణయించారు. సిట్ విచారణలో వైవీ సుబ్బారెడ్డి ఏం చెప్పబోతున్నారు? ఆయన పీఏ చెప్పిన విషయాలపై సిట్ ఎలాంటి ప్రశ్నలు వేయనుందనే ఉత్కంఠ కొనసాగుతోంది. సిట్ విచారణలో వైవీ సుబ్బారెడ్డి పాత్ర ఉందని తేలితే మాత్రం ఈ కేసులో సంచలనాలు పక్కా. కల్తీ నెయ్యి వివాదంపై ఇప్పటికే కూటమి, వైసీపీ మధ్య మాటల యుద్ధం సాగుతోంది.అయితే అటు పరకామణి కేసులో భూమన..ఇటు కల్తీ నెయ్యి కేసులో వైవీ సుబ్బారెడ్డి అలిగేషన్స్ ఎదుర్కొంటుండటం వైసీపీకి హెడెక్‌గా మారింది. పైగా ఈ ఇద్దరు నేతలువైసీపీ అధినేతకు జగన్‌కు సన్నిహితులు. వైవీ సుబ్బారెడ్డి అయితే జగన్‌కు బాబాయ్ అవుతారు. ఈ ఇద్దరిని కార్నర్ చేసి..జగన్‌ను ఇరకాటంలో పెట్టేందుకు కూటమి స్కెచ్ వేస్తోందన్న టాక్ వినిపిస్తోంది. పరకామణి కేసు..ఇటు కల్తీ నెయ్యి ఎపిసోడ్‌లో రాబోయే రోజుల్లో ఎలాంటి డెవలప్‌మెంట్స్ ఉంటాయో చూడాలి.





# నైపుణ్యం తగ్గుతోంది

సైటెక్ : టెక్నాలజీ రోజుకో కొత్త పుంతలు తొక్కుతూ వేగంగా పరుగులు తీస్తోంది.. ఆలోచించకుండా, అలసిపోకుండా.. అడగ్గానే అన్ని విషయాలను అందుబాటులో ఉంచేలా టెక్నాలజీ ప్రాముఖ్యతను సంతరించుకుంది.. ఏదైనా డౌట్ ఉన్నా, విషయ సంగ్రహణ కావాలన్నా, బొమ్మలు కావాలన్నా, వ్యాసాలు రాయాలన్నా, లెక్కలు సైతం అవలీలగా చెప్పేయాలన్నా%ా% ఒకటేమిటీ అన్నీ సెకన్లలో ముందుంచుతుంది..! అంటే మెదడుతో ఆలోచించే పని లేకుండా చేస్తున్నదన్నమాట..!

అధ్యయనం ఏం చెప్పిందంటే ?: ప్రస్తుతం ఉన్న జనరేషన్ ఎక్కువగా చాట్ జీపీటీని ఉపయోగిస్తున్నారు. దీంతో ఎలాంటి సమాచారమైనా ఈజీగా పొందొచ్చన్న ఆలోచనతో విద్యార్థులు ఎక్కువగా దీనిపై ఆధారపడుతున్నారు. అయితే వారిలో విమర్శనాత్మక ఆలోచనా సామర్థ్యాలకు హాని కలిగిస్తుందా ? ఈ విషయమై %వీ×ు% మీడియా ల్యాబ్ పరిశోధకుల నుండి వచ్చిన ఒక కొత్త అధ్యయనం కొన్ని ఆందోళనకరమైన ఫలితాలను అందించింది. దీని అధిక వాడకం మెదడు సామర్థ్యంపై ప్రతికూల ప్రభావం చూపవచ్చునని, ముఖ్యంగా జ్ఞాపక శక్తి తగ్గే అవకాశం ఉందని మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన పరిశోధకుల అధ్యయనంలో నిర్ధారణ అయ్యింది. అధ్యయనం ఎలా చేశారంటే ?: ఈ అధ్యయనం ప్రకారం %ా% బోస్టన్ ప్రాంతం నుంచి 18 నుంచి 39 సంవత్సరాల వయస్సు గల 54 మందిని మూడు గ్రూపులుగా విభజించి, వరుసగా ఓపెన్ ఎఐ, చాట్ జిపిటి, గూగుల్ శోధన ఇంజిన్ ఉపయోగించి కొన్ని వ్యాసాలు రాయాలని, అలాగే ఏమీ లేకుండా అనేక ఎస్ఎటి వ్యాసాలు రాయాలని కోరింది. 32 ప్రాంతాలలో రచయితల మెదడు కార్యకలాపాలను రికార్డ్ చేయడానికి పరిశోధకులు ఈఈజి ని ఉపయోగించారు. మూడు సమూహాలలో, చాట్ జిపిటి వినియోగదారులు అత్యల్ప మెదడు నిశ్చితార్థాన్ని కలిగి ఉన్నారని, నాడీ, భాషా, ప్రవర్తనా స్థాయిలలో స్థిరంగా పేలవంగా పనిచేశారని కనుగొన్నారు. కొన్ని నెలల తర్వాత ఈ చాట్ జీపీటీని ఉపయోగించి డైరెక్ట్‌గా కాఫీ పేస్ట్ కొడుతున్నారని వెల్లడించారు. అంటే వారంతా తమ మెదడుతో ఆలోచించడం పూర్తిగా మానేశారన్నమాట..!

తక్కువ కాలంలో ఎక్కువ ఆదరణ..!: గతేడాది నవంబర్‌లో అందుబాటులోకి వచ్చిన చాట్‌జీపీటీ అతి తక్కువ కాలంలోనే ఎక్కువ ఆదరణ పొందింది. విద్యార్థులు వారి హోంవర్కుల కోసం చాట్‌జిపిటిని ఎక్కువగా వాడుతున్నారు. ఉద్యోగులు కూడా వారి పని ప్రదేశాల్లో చాట్‌జీపీటీని వాడుతున్నారు. ఈ క్రమంలోనే జనవరిలో 100 మిలియన్ యాక్టివ్ యూజర్ల మైలురాయిని చాట్‌జీపీటీ అందుకుంది. అదే సమయంలో చాట్‌జీపీటీకి పోటీగా ఓ వైపు గూగుల్ బార్డ్.. మరోవైపు మైక్రోసాఫ్ట్ బింగ్ సెర్చింజిన్‌లో ఏఐ ఆధారిత చాట్‌బాట్‌ను తీసుకురావడం.. చాట్‌జీపీటీ సమాధానాల్లో కచ్చితత్వంపై విమర్శలు రావడం ట్రాఫిక్ తగ్గడానికి కారణమైంది. అదే సమయంలో చాట్‌జీపీటీ ఆండ్రాయిడ్, ఐఓఎస్ యాప్‌లనూ తీసుకొచ్చింది. ఇదీ ఓ కారణంగా మారింది. అమెరికాలో స్కూళ్లు మళ్లీ తెరుచుకున్న వేళ చాట్‌జీపీటీ ట్రాఫిక్ పెరగొచ్చన్న అంచనాలు ఉన్నాయి. అత్యవసరానికి టెక్నాలజీని వాడొచ్చు కానీ టెక్నాలజీనే అవసరం అన్నట్టుగా నేటి జనరేషన్ మారడంతో.. వారంతా స్వయంగా ఆలోచించే శక్తిని కోల్పోతున్నారు.. టెక్నాలజీని సృష్టించిన మానవ మెదడు పని చేయకుండా స్తంభించిపోతుంది.. ఇప్పటి జనరేషన్ పరిస్థితే ఆందోళనకరంగా ఉంటే.. మరి ముందు ముందు జనరేషన్ల పరిస్థితి ఏంటి ?

## కామ్ గా మారిన గీత...



**కాకినాడ,తెలంగాణ దిశ:** వైసీపీ నేత వంగా గీత ఎందుకో యాక్టివ్ గా లేరు. ఫైర్ బ్రాండ్ గా ముద్రపడిన వంగా గీత ఇప్పుడు రాజకీయంగా కామ్ అయిపోయారు. గత ఎన్నికల్లో పిఠాపురం నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అక్కడ పవన్ కల్యాణ్ బరిలో ఉండటంతో వంగా గీతను పిఠాపురం ప్రజలు ఆదరించలేదు. నాడు ముఖ్యమంత్రి హోదాలో జగన్ తాము అధికారంలోకి వస్తే వంగా గీతను ఉప ముఖ్యమంత్రి పదవిని కూడా చేస్తానని హామీ ఇచ్చినా వర్క్ అవుట్ కాలేదు. 2024 ఎన్నికల్లో దారుణ ఓటమి తర్వాత వంగా గీత పెద్దగా కనిపించడం లేదు. అప్పడప్పుడు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం మినహా పూర్తిస్థాయిలో యాక్టివ్ గా లేరన్నది వాస్తవం. 2019 ఎన్నికల్లో వంగా గీత కాకినాడ పార్లమెంటు నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. ఐదేళ్లు బాగానే ఉన్నారు. అయితే ఆమెకు పార్లమెంటు కంటే శాసనసభలోకి ప్రవేశించాలన్న మక్కువే ఎక్కువ ఉంది. జగన్ కూడా పిఠాపురం నియోజకవర్గం కేటాయించడంతో పవన్ కల్యాణ్ తో హోరా హోరీ పోరాడారు. కానీ అవతల ఉన్నది పవన్ కల్యాణ్ కావడం, ఆయన అభిమానులు,సామాజికవర్గం ఓటర్లు పవన్ కు పక్కాగా ఓటేయడంతో వంగా గీత దారుణంగా ఓటమి పాలయ్యారు. ఇక పవన్ కల్యాణ్ పిఠాపురం నియోజకవర్గాన్ని తన అడ్డాగా మార్చుకున్నారు. ఆయన వచ్చే ప్రతి ఎన్నికల్లోనూ పిఠాపురం నుంచి బరిలోకి దిగుతారు.. పవన్ కల్యాణ్ పై పోటీ చేసి గెలుపొందడం కష్టమేనని భావిస్తున్న వంగా గీత తనకు వేరే నియోజకవర్గాన్ని అప్పగిస్తే బాగుంటుందన్నఅభిప్రాయంలో ఉన్నట్లు కనపడుతుంది. ఇక్కడ మళ్లీ పవన్ పై పోటీ చేసినా గెలుపు అనేది చాలా వరకూ కష్టమే కావడంతో ఆమె మరొక నియోజకవర్గానికి షిఫ్ట్ అవ్వాలని భావిస్తున్నారు. కానీ జగన్ నుంచి ఇప్పటి వరకూ దీనిపై క్లారిటీ రాకపోవడంతో వంగా గీత యాక్టివ్ గా లేరంటున్నారు. పిఠాపురం నియోజకవర్గంలో మొన్నటి ఎన్నికల్లో పోటీ చేసి తాను తప్పు చేశానా? అన్న అంతర్మధనంలో వంగా గీత ఉన్నట్లు తెలుస్తోంది. వంగా గీత పిఠాపురంలోనూ పెద్దగా యాక్టివ్ గా లేకపోవడానికి ఇదే ప్రధాన కారణమని చెబుతున్నారు.

# రాజకీయమంటే హంగామా చేయడమా..?

రాజకీయాలు పూర్తిగా కలుషితమయ్యాయి. నేరచరిత్ర ఉన్నవారు కూడా హంగామా చేస్తున్నారు. కోర్టులో కేసుకు హాజరు కావడం కోసం హంగామా చేయడం దారుణం కాక మరోటి కాదు. దానికోసం పోలీసులు హైరానా పడడం, భారీగా బందోబస్తు ఏర్పాటు చేయడం పరిపాటిగా మారింది. వీరికోసం ప్రజలకు రక్షణగా ఉండాల్సిన పోలీస్ సిబ్బంది సమయాన్ని, శక్తిని వృధా చేస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో సిబిఐ కోర్టుకు హాజరయ్యేందుకు వచ్చిన జగన్ యధావిధిగా తన మార్క్ హంగామాతో వచ్చారు. పదినిముషాల పాటు కోర్టులో హాజరు కావడానికి మందీబార్బలంతో రావడం, ఇతరులకు అసౌకర్యం కలిగించడం, ఆయన గారి కోసం పోలీసులు నానా హడావిడి చేయడం, రక్షణ కోసం అంటూ జనాన్ని రోడ్డుమీది నుంచి తరిమెయ్యడం లాంటివి చూశాం. గరువారం హైదరాబాద్‌లో జగన్ చేసిన హంగామా చూశాక ఇలాంటి నేతలను ఎన్నకుందుకు ప్రజలు సిగ్గుపడాలి. మన ఓట్లతో వీరు ఊరేగడమేంటని ఆలోచన చేయాలి. జగన్ ఎన్నికయ్యాక ఇప్పటి వరకు అసెంబ్లీకి రావడం లేదు. అలాగే ప్రతిపక్షనేత హోదా ఇస్తేనే వస్తానని మొండి కేశారు. ఇక విశాఖ వచ్చినా, గుంటూరుకు వెళ్లినా ఇదే రకంగా హంగామా చేశారు. ఆయన ర్యాలీగా వచ్చే తోవలో ప్రాణాలు పోగ్గొట్టుకుంటే మాకేంది అన్న రీతిలో జగన్ అహంకారంగా సాగుతున్నారు. ఇకపోతే గతంలో కెటిఆర్ కూడా ఒకటి రెండు సందర్భాల్లో ఇలాగే చేశారు. ఇ- కార్ రేసులో విచారణకు వచ్చిన ప్పుడు, మరో సందర్భంలో ఇలా చేశారు. భారీ కాన్వాయ్‌లతో రావడం, హంగామా చేయడం అవసరమా అన్నది ఆలోచన చేయాలి. కోర్టులు ఆంక్షలు విధిస్తే తప్ప వీరు ర్యాలీలు ఆపేలా లేరు. కనీసం కోర్టుకు విచారణకోసం వచ్చే సందర్భంలో అయినా కోర్టులే ఆంక్షలు విధిస్తే మంచిందని ప్రజలు కోరుకుంటున్నారు. అధికారంలో ఉండగా అడ్డదిడ్డంగా సంపాదించడం, ప్రజలను పురుగుల్లా చూడడం, ఓట్ల కోసం దండాలు పెట్టడం, పీఠమెక్కగానే హంగామాలు చేయడం భారత రాజకీయాల్లో పరిపాటిగా మారింది. ప్రజలే దీనిగురించి ఆలోచించాలి. ఇలాంటి వారిని రాజకీయాలకు దూరం పెట్టాలి. అధికారంలో ఉంటే తమంత గొప్పవారు లేరని భావించడం,అధికారం పోయాక, అధికారంలో ఉన్నవారిని విమర్శించడం ఇప్పుడు కొత్త తరం రాజకీయాలు చూస్తున్నాం. ప్రత్యర్థులను వేధించడమే అధికారం పరమావధి అన్నట్టుగా తెలుగునాట రాజకీయాలను మార్చిన ఘనత కేసీఆర్, జగన్‌రెడ్డిలకు దక్కింది. ఓటుకునోటు కేసులో పట్టుకుని జైలులో వేసిన రేవంత్‌రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి కావడాన్ని కేసీఆర్, కేటీఆర్,హరీష్ రావులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఈ కారణంగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పై కేటీఆర్,హరీష్ రావులు ఒంటికాలి మీద లేస్తున్నారు. అసభ్యంగా వాడు, వీడు అని సంబోధిస్తున్నారు. జగన్ కూడా అప్పుడే ఎపిలో అంతా అయిపోయిందన్న భావనలో మాట్లాడుతున్నారు. కూటమి ప్రభుత్వం దారుణంగా ఉందని రంకెలు వేస్తున్నారు. ఇలాంటి జగన్,కేసీఆర్‌లనే ప్రజలు మట్టికరిపించారని మరచి మాట్లాడుతున్నారు. ఇకపోతే ఏం జరుగుతుందో తెలుసుకోకుండా అటు జగన్, ఇటు కెటిఆర్ అర్జంటుగా గద్దెమీద ఊర్చోవాలన్న తొందరలో ఏదిపడితే అది మాట్లాడేస్తున్నారు. సోషల్ మీడియాలో ఎవరు పడితే వాళ్లు, ఏదిపడితే అది వాగుతున్నారు. తమచేతిలో సోషల్ మీడియా ఉందన్న గర్వంతో ఇష్టానుసారం పోస్టులు పెడుతున్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత వీరిద్దరూ సోషల్ మీడియాపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. బలమైన సోషల్ మీడియా సైన్యాన్ని ఏర్పాటు చేసుకుంటే ఎన్నికల్లో గెలిచిపోవచ్చునని, అలా లేనందునే గత ఎన్నికల్లో ఓడిపోయా మని కేటీఆర్ గతంలో ఓ సందర్భంలో అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌కు బలమైన సోషల్ మీడియా సైన్యం ఉండి కూడా గత ఎన్నికల్లో ఓటమిని తప్పించుకోలేదు. తాను చేసిందంతా ప్రజల మంచికోసమే అన్న భ్రమలో బటన్ నొక్కుతూ పోయారు. ఇప్పుడేమో ర్యాలీలు, హంగామాలతో మళ్లీ తన ప్రతాపం చాటుతున్నారు. ప్రజల్ని తక్కువ అంచనా వేయడం వల్లే తాము ఓడిపోయామని ఈ రెండు పార్టీల వాళ్లు ఇంకా గుర్తిచడం లేదు. తాము అధికారంలో ఉంటే అంతా సవ్యంగా ఉందని, ఇతరులు అధికారంలో ఉంటే సర్వనాశనం అయిపోతోందని ఎపిలో జగన్, తెలంగాణలో కెటిఆర్ భావిస్తున్నారు. కెసిఆర్ ఉన్నప్పుడే తెలంగాణ బాగుండేదని, ఇప్పుడు ప్రమాదంలో పడిందని కెటిఆర్ నిరంతరంగా ప్రచారం చేయించు కుంటున్నారు. జగన్ అనుయాయులు కూడా ఇదే తరహాలో మీడియా సమావేశాలు పెట్టివాపోతున్నారు. మధ్యలో తెలంగాణ సెంటిమెంట్‌తో బిఆర్ఎస్ నేతలు మళ్లీ తమ రాజకీయ పాచికలు వేస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో, ఆ తర్వాత కూడా కొంత కాలంపాటు ఇదే సెంటిమెంట్‌ను రగిలించి బీఆర్ఎస్ రాజకీయంగా లాభపడింది. అధికారం పోవడంతో ఈ ఇద్దరు నేతలు సొంత మీడియాలో అసత్య కథనాలు, అబద్దాలను ప్రచారం చేసుకుంటున్నారు. అయితే క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎవరేమిటో తెలుసు. అందుకే జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్ బోల్తాపడింది. బిజెపి కూడా అతిగా ఊహించుకుని బొక్కబోర్లా పడింది. ఇవన్నీ ఒక ఎత్తయితే హంగామా రాజకీయాలను రాజకీయ పార్టీల నేతలు మానుకోవాలి. ప్రజలను పరామర్శించ డానికి హంగామా అవసరం లేదు. కోర్టుకు హాజరయినప్పుడు కూడా మందీమార్బలంతో ర్యాలీలు అవసరం లేదు. ఈ విషయాలు అన్ని పార్టీలకు అవసరం. అధికారంలో ఉన్నా, లేకపోయిన పార్టీలు ఈ సూత్రాన్ని పాటించాలి. తమ బలప్రదర్శన కోసం ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దు. తమను ఆదరించి అక్కున చేర్చుకున్న వాళ్లే ఎన్నికల్లో ఎందుకు తిరస్కరించారో ఓడిన ప్రతి నాయకుడు తెలుసుకోవాలి. గుణపాఠం నేర్చుకోవాలి. ఓడిపోతే ఎదుటి పార్టీ వారిపై నెపం నెట్టి తప్పించుకోవడం రాజకీయ లక్షణం కాదని గుర్తించాలి. తెలంగాణలో తమకు తిరుగులేదని భావించిన బీఆర్ఎస్‌కు ఈ దుస్థితి ఎందుకు ఏర్పడిందో, ఎపిలో బటన్లు నొక్కినా ఎందుకు ప్రజలు తిరస్కరించారో గుర్తించి దిద్దుబాటు చర్యలు తీసుకొంటేనే ఈ రెండు పార్టీలకు మనుగడ ఉంటుంది. అహంకారపూరిత పోకడలను సమాజం హర్షించదని ప్రతి రాజకీయ నేతా గుర్తించాలి.

## తాడిచెర్ల చెరువు కట్టపై రోడ్డు నిర్మాణానికి సర్వే



**మంథని,తెలంగాణ దిశ:** మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలో కోమటికుంట కట్టను ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు పరిశీలించారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఉన్నత అధికారుల ఆదేశాలతో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ హెల్పర్ నారా రవి సర్వే చేపట్టారు. గత నెల తాడిచర్ల కాపురం గ్రామాల జెన్కో భూనిర్వశిత హక్కుల సాధన పోరాట కమిటీ అధ్యక్షుడు కేసారపు రవి గ్రామ రైతుల పక్షాన జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. తాడిచెర్లలో జన్కో లేదా ఏఎమ్మార్ సిఎస్ఆర్ నిధులతో కోమటికుంట చెరువు నుండి ఎమ్మార్ఆర్అండ్ ఆర్ ప్లాట్ల వరకు అభివృద్ధి పనులు చేయాలని ఆయన కోరారు. ఈ వినతి మేరకు కోమటికుంట చెరువు కట్టపై తార్రోడ్డు లేద సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఇరిగేషన్ అధికారులు సర్వే చేసి ప్రణాళికలు రూపొందించనున్నారు. ఈ పరిశీలన సమయంలో తాడిచర్ల గ్రామ రైతు మెరుగు ఆగయ్య పాల్గొన్నారు.

## తెలంగాణలో మళ్లీ రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే భూక్య జాన్సన్ నాయక్

**ఉట్నూర్,తెలంగాణ దిశ:** మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిం దని.. రాష్ట్రంలో మళ్లీ రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్ చార్జి భూక్య జాన్సన్ నాయక్ అన్నారు. ఉట్నూర్ మండలం దంతన్‌పల్లి, బిర్సాయిపేట్ గ్రామాలకు చెందిన దాదాపు 200మంది బీజేపీ, కాంగ్రెస్ నాయకులు , బీఆర్ఎస్ పార్టీలో భూక్య జాన్సన్ నాయక్ సమక్షంలో చేరారు. వారికి గులాబీ ఖండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో బీఆర్ఎస్ సుస్థిర స్థానం సంపాదించుకుందన్నారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, అధికారంలోకి వచ్చి రెండేళ్లయిన కేవలం బీఆర్ఎస్ పార్టీని విమర్శించడం తప్ప అభివృద్ధి చేసింది మాత్రం శూన్యమన్నారు. ఇకనైన చౌకబారు రాజకీయాలు మానుకొని ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. భవిష్యత్తులో గ్రామాల అభివృద్ధి కోసం కలిసి కట్టుగా పని చేద్దామని, ఈ చేరికలతో పార్టీ మరింత బలపడుతుందని ప్రజా సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రజా క్షేత్రంలో అహర్నిశలు కృషి చేస్తామన్నారు.

# వాసిరెడ్డికి దారేదీ..?



**విజయవాడ,తెలంగాణ దిశ:** వైసీపీ నుంచి రాజీనామా చేసిన వారిని పార్టీలోకి తీసుకోవడానికి టీడీపీ పెద్దగా ఆసక్తి చూపడం లేదు. వైసీపీ అధికారం కోల్పోయిన వెంటనే మాజీ మహిళ కమిషన్ ఛైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ రాజీనామా చేశారు. అయితే ఆమె ఇప్పటి వరకూ ఏ పార్టీలోనూ చేరలేదు. త్వరలో టీడీపీలో చేరబోతున్నట్లు వెంటనే ప్రకటించారు. గత ఏడాది డిసెంబరు నెలలో ఆమె రాజీనామా చేసినప్పటికీ ఇంత వరకూ టీడీపీలో వాసిరెడ్డి పద్మ టీడీపీలో చేరలేదు. డిసెంబరు నెలాఖరులోనే చేరాల్సిన వాసిరెడ్డి పద్మ టీడీపీ లో చేరలేకపోయారు. అయితే వాసిరెడ్డి పద్మ చేరికకు టీడీపీ నేతలు అభ్యంతరం పెద్దయెత్తున చెప్పారని తెలిసింది. వాసిరెడ్డి పద్మ మాటకారి. మంచి సబ్జెక్టు ఉన్న నేతగా పేరు. ప్రజారాజ్యం నుంచి ఆమె పార్టీకి అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నారు. ప్రజారాజ్యంలోనూ ఎక్కువ రోజులు ఉండలేదు. తర్వాత ఆమె వైసీపీలో చేరి తన అదృష్టాన్ని పరీక్షించుకో వాలనుకున్నారు. కానీ వైఎస్ జగన్ మహిళ కమిషన్ ఛైర్ పర్సన్ పదవి వరకే వాసిరెడ్డిని పరిమితం చేశారు. తనకు జగన్ అన్యాయం చేశారని, జగన్ తనకు చాలా బాకీ ఉన్నారని వాసిరెడ్డి పద్మ మీడియాతో పదే పదే చెబుతున్నారు. తాను పదిహేనేళ్ల నుంచి రాజకీయాల్లో ఉన్నప్పటికీ కనీసం ఎమ్మెల్సీ పదవి కూడా ఇవ్వలేదని వాసిరెడ్డి పద్మ వాదన. అందుకే తనకు వైసీపీ లో ఎదుగుదల లేదని భావించి తాను పార్టీకి రాజీనామా చేసి బయటకు వచ్చానని చెబుతున్నారు. జగన్ తనకు రాజకీయంగా అన్యాయం చేశారని వాసిరెడ్డి పద్మ అంటున్నారు. అయితే వైసీపీ నేతలు మాత్రం కేబినెట్ హోదా ఇచ్చినా ఆమెకు అంతకు మించిన పదవి కావాలంటే ఎలా? అని వేచి ఉండాలి కదా? అని అంటున్నారు.. కాపు సామాజికవర్గానికి చెందిన వాసిరెడ్డి పద్మ తొలుత జనసేనలో చేరాలనుకున్నారు. అయితే అప్పటికే జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను జనసేనలో చేరతారన్న ప్రచారంతో వాసిరెడ్డి పద్మ ఆ ఆలోచనను మానుకున్నారు. సామినేని జనసేనలో చేరడమే కాదు కృష్ణా జిల్లా పార్టీ అధ్యక్షుడయ్యారు.

దీంతో ఆమె జనసేనలో చేరే ఛాన్స్ లేదు. అందువల్లనే ఆమె టీడీపీలో చేరేందుకు గ్రౌండ్ ప్రిపేర్ చేసుకున్నారు. విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేనిచిన్నిని కలిసి ఆయన ద్వారా పార్టీలో చేరాలని వాసిరెడ్డి భావించారు. మూడు సార్లు కేశినేని చిన్నితో వాసిరెడ్డి పద్మ సమావేశమయ్యారు. కేశినేని చిన్ని కూడా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తో మాట్లాడివర్క్ అవుట్ కాలేదని తెలిసింది. మొత్తం మీద వాసిరెడ్డి పద్మ దాదాపు ఏడాదిన్నర కాలంగా రాజకీయంగా దూరంగానే ఉంటున్నారు. మరి ఏ పార్టీ కూడా దరిదాపుల్లో చేర్చుకోదేమోనన్న ఆందోళన ఆమెలో కనపడుతుంది

# ప్రైవేట్ ఆస్పత్రుల్లో సిజేరియన్ దందా..?



**వికారాబాద్,తెలంగాణ దిశ:** కాన్పు కోసం ప్రైవేట్ దవాఖాన కెళ్తే సిజేరియన్లు చేస్తున్నారు. కాసుల కోసం అవసరం లేకపోయినా ఆపరేషన్లు చేస్తూ వేలాది రూపాయలు ఆర్జిస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో 50 వరకు ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌లుండగా.. సిటీస్కాన్, ల్యాబ్‌లు, స్కానింగ్, ఎక్స్‌రే సెంటర్లు కలిపి దాదాపుగా 20 వరకు డయాగ్నోస్టిక్ సెంటర్లున్నాయి. వాటిని దవాఖానల నిర్వాహకులే మెడికల్ షాపులకు అనుబంధంగా నడుపుతూ ప్రజల బలహీనతలను సొమ్ము చేసుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. ఒక్కో సీజేరియన్‌కు రూ.60 వేల నుంచి రూ.లక్ష వరకు లాగుతున్నారని.. జిల్లాలోని ప్రైవేట్ దవాఖానల్లో జరిగే ప్రసవాల్లో దాదాపు 80 శాతం వరకు ప్రసవాలు సిజేరియన్లే ఉంటున్నాయి. అదే సమయంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరిగే ప్రసవాల్లో కేవలం 20-30 శాతం ప్రసవాలు సిజేరియన్లు జరుగుతుండడం గమనార్హం. జిల్లాలోని చాలావరకు ప్రైవేట్ దవాఖానలకు గ్రామీణ ప్రాంతాలతోపాటు పట్టణాల్లో ఉంటున్న ఆర్ఎంపీ, పీఎంపీలు మధ్యవర్తులుగా పనిచేస్తున్నారు. వీరికి తోడుగా విపరీతమైన పబ్లిసిటీ చేస్తున్నారు. తమ దవాఖానకు వస్తే అత్యాధునిక సేవలు అందిస్తామని నమ్మబలుకుతున్నారు. దీంతో ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. గర్భిణులకు ఒకటో నెల నుంచి మొదలుకొని తొమ్మిదో నెల వచ్చే వరకు ప్రతినెలా స్కానింగ్‌లు, పరీక్షలు చేస్తున్నారు. అత్యధిక మోతాదులో మందులను తినిపిస్తున్నారు.

తల్లి కడుపులో బిడ్డ పౌష్టికాహారంతో ఎదగకుండా మందులతో ఎదిగేలా తయారు చేస్తున్నారు. తల్లి గర్భంలో పిండం కాస్త కదిలితే చాలు స్కానింగ్ తీస్తున్నారు. తక్కువలో తక్కువ ప్రతినెలా రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు ఖర్చు చేయాల్సిన పరిస్థితిని కల్పిస్తున్నారు. అయితే ప్రసవం కోసం నిండు గర్భిణి హాస్పిటల్‌లో అడుగు పెడితే కత్తికోత పెట్టనిదే బయటికి పంపించడం లేదు. ప్రైవేట్ ఆసుపత్రుల ఆగడాలను ఆపాల్సిన జిల్లా వైద్యారోగ్య శాఖ యంత్రాంగం ప్రైవేట్ ఆసుపత్రులు, నర్సింగ్ హోంలతో కుమ్మక్కై నిర్లక్ష్యంగా వ్యవహస్తున్నారన్న విమర్శలున్నాయి.

**విచ్చలవిడిగా ఆపరేషన్లు:** ప్రైవేట్ దవాఖాలకెళ్తే గర్భిణులకు విచ్చలవిడిగా ఆపరేషన్లు చేస్తున్నారు. స్కానింగ్ తీయడం, బిడ్డ అడ్డం తిరిగిందని, రక్తం తక్కువగా ఉందని, పేగులు మెడకు చుట్టుకున్నాయని, ఆపరేషన్ చేయకుంటే తల్లికీబిడ్డకు ప్రమాదం అని రకరకాల కారణాలు చెప్పి పేషెంట్లు, వారి బంధువులను భయభ్రాంతులకు గురిచేస్తూ డాక్టర్లు తమకు తాముగా డిమాండ్ పెంచుకుంటున్నారు. జిల్లాలో ఉన్న ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌లు, ప్రైవేట్ దవాఖానల్లో గడిచిన 10 నెలల్లో 2,970 ప్రసవాలు జరుగగా వీటిలో 2,331(80%) ప్రసవాలు శస్త్ర చికిత్సల ద్వారానే జరిగాయి. నార్మల్ డెలివరీలు కేవలం 639 (20%)గా ఉన్నది. ఇదే క్రమంలో ప్రభుత్వ దవాఖానల్లో గత పది నెలల్లో 5,261 ప్రసవాలు జరుగగా కేవలం 1,779 ప్రసవాలు మాత్రమే సిజేరియన్లు జరిగాయి. ప్రసవం కోసం ప్రైవేట్ దవాఖానలకెళ్తే బిల్లుల మోత మోగిస్తున్నారు.గర్భిణులు దవాఖానల్లో అడుగు పెట్టగానే ఇన్వెస్టిగేషన్ పేరుతో రూ.4 వేలు, మత్తు మందు వైద్యుడి పేరుతో రూ.2 వేల రూ.3 వేల వరకు వసూలు చేస్తున్నారు. ఆపరేషన్ మెడిసిన్ కిట్‌కు రూ.4వేల నుంచి రూ.5 వేల వరకు,దవాఖాన నుంచి బయటి కొచ్చేటప్పుడు బెడ్‌చార్జి, రూమ్, సర్వీస్ చార్జీలు, ఆస్పత్రి మెయింటెనెన్స్, పవర్‌బిల్లులు అన్నీ కలిపి రూ.60 నుంచి రూ.1,00,000 వరకు సమర్పించుకోనిదే తల్లీబిడ్డ ప్రైవేట్ దవాఖాన నుంచి ఇంటికి చేరే పరిస్థితి లేదు. కాగా సాధారణ ప్రసవానికి ఇన్వెస్టిగేషన్ పేరుతో రూ.5 వేలు, మెడిసిన్ కోసం రూ.3 వేలు, మెయింటెనెన్సు, రూమ్ సర్వీసు, బెడ్‌చార్జి, ఇతరత్రా అన్ని చార్జీలు కలిపి రూ. 30,000-రూ. 50,000 బిల్లు చేస్తున్నారు. అంటే సాధారణ ప్రసవానికి కూడా రూ.50 వేల వరకు బిల్లు చేయనిదే ప్రైవేట్ దవాఖానల నుంచి బయటికి వచ్చే పరిస్థితి లేదంటే దోపిడీ ఏ స్థాయిలో జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. మరోవైపు ప్రైవేట్ ఆసుపత్రులను కట్టడి చేయాల్సిన జిల్లా వైద్యారోగ్య శాఖ యం త్రాంగం ఫిర్యాదు చేస్తే వెళ్లి తూతూ మంత్రంగా తనిఖీలు చేసి అందిన కాడికి దోచుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### ఎక్సైజ్ ఎస్సై రాకేష్ కుమార్



**కమాన్ పూర్,తెలంగాణ దిశ:** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మంథని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సిఐ ఏ రాకేష్ కుమార్ అన్నారు. కమాన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాల మరియు గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాలపై అవగాహన విద్యార్థులకు నిర్వహించారు. నేడు 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల లోపు విద్యార్థులు యువకులు డ్రగ్స్ కు ఆకర్షితులయ్యే అవకాశం ఉందని డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. డ్రగ్స్ వ్యసనం అనేది మన జీవితాన్ని నాశనం చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు అటువంటి అలవాటులకు పోకుండా శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ముఖ్యంగా మన ఆరోగ్యాన్ని,మానసికంగా ఎన్నో అనర్థాలు వస్తాయనిపేర్కొన్నారు. మద్యానికి దూరంగా ఉండాలని గంజాయి వంటి వాటి జోలికి పోకూడదని పేర్కొన్నారు. గంజాయి అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని దీంతో జైల్ జీవితాలు గడపాల్సి వస్తుందనిపేర్కొన్నారు.డ్రగ్స్ కేసులో పట్టుబడిన వారికి సుమారు 10 సంవత్సరాల నుండి 20 సంవత్సరాలు జైలు శిక్ష రెండు లక్షల రూపాయలు జరిమానా విధించడం అవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ సాయికుమార్ డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ ఎస్ ఐ కే పావని మరియు కళాశాల పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కొనలేం.. తినలేం



**కొండెక్కిన కూరగాయల ధరలు.. వంటింట్లో కుతకుత**
**తుపాను, వర్షాలతో దెబ్బతిన్న పంటలు**
**తగ్గిన దిగుబడి.. ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతులే దిక్కు**
**కేజీ రూ.80 చేరిన ధరలు**

**పటాన్‌చెరు/జహీరాబాద్,తెలంగాణ దిశ:** కూరగాయల ధరలు కొండెక్కడంతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. ఏ కూరగాయ ధర చూసినా భగ్గుమంటున్నది. దీంతో కొన లేం.. తినలేం అన్నట్లుగా పరిస్థితి మారింది. కొద్దిరోజులుగా జిల్లాలో కూరగాయల ధరలు విపరీతంగా పెరిగాయి. నవంబర్‌లో సాధారణంగా కూరగాయల ధరలు తకువగా ఉంటా యి. కానీ, వరు స వర్షాలు, మొంథా తుపాన్‌తో భారీగా కూరగాయల పంటకు నష్టం జరిగింది. దిగుబడి సైతం బాగా తగ్గింది. ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవడంతో ఖర్చులు పెరిగాయి.ఏ కూరగాయ చూసినా కిలో రూ.80-100 వరకు పలుకుతున్నది. పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. తుపాను ముందు టమాటా కేజీ రూ.20 నుంచి రూ.40 రూపాయలు ఉండేది. ఇప్పుడు రూ. 50 నుంచి 60 ధర పలుకుతున్నది. టమాటా లేనిదే ఏ వంట చేసుకోని పరిస్థితి. దీంతో తప్పనిసరిగా కిలో కొనేవారు అరకిలో కొని సరిపెట్టుకుంటు న్నారు. ఆకుకూరల ధరలు సైతం ఆకాశాన్ని అంటాయి. పటాన్‌చెరు లో, న్యాల్‌కల్, హద్నూర్ సంతల్లో టమాటా కిలోకు రూ.60 ఉండగా, బెండకాయ-రూ.80, పచ్చిమిర్చి-రూ. 100, బీరకాయ-రూ.80, అల్లంవెల్లి గడ్డ-రూ.120, క్యారెట్ రూ.100, బీట్‌రూట్ రూ.100, వంకాయ రూ.110, గోబీ రూ.80 ధర పలుకుతున్నాయి. పాలకూర, గోంగూర, మెంతికూర వంటి ఆకుకూరలు సైతం కిలో రూ.40-50కి చేరాయి. మిగిలిన కూరగాయల ధరలు ఇంచుమించు రూ.40-80 మధ్య పలుకుతున్నాయి. పెరిగిన కూరగాయల ధరతో ఏం కొనేటట్టు లేదు ఏం తినేటట్టు లేదు అంటూ బాధపడాల్సిన రోజులొచ్చాయని ప్రజలు వాపోతున్నారు. క్యారెట్,బీన్స్,క్యాప్సికం వంటి కొన్ని కూరగాయలు కేజీ రూ. 120, రూ.150లు కూడా దాటుతున్నాయని వినియోగదారులు వాపోతున్నారు. పెరిగిన రేట్లతో రూ.500లు పెట్టినా మూడు రోజులకు సరిపోయే కూరగాయలు రావడం లేదు. సంగారెడ్డి జిల్లాలో తుపాను, వర్షాలతో కూరగాయల పంటలు దెబ్బతిని, దిగుబడి తగ్గింది. సాగు సైతం కొద్దిరోజులుగా తగ్గింది. దీంతో మహారాష్ట్ర, కర్ణాటక, ఏపీ నుంచి ప్రధాన పట్టణాలకు దిగుమతి చేసుకుంటున్నారు. దీంతో రవాణా ఖర్చులు పెరగడంతో ధరలు పెరిగాయని కూరగాయల వ్యాపారులు చెబుతున్నారు. కార్తిక మాసంలో నాన్‌వెజ్‌కు డిమాండ్ తగ్గి, కూరగాయల వినియోగం పెరగడంతో సైతం ధరలు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. కొంతకాలంగా కూరగాయల సాగుకు ప్రభుత్వ ప్రోత్సహించకపోవడంతో సాగు తగ్గింది. యాసంగి సీజన్ ప్రారంభమై నెలరోజులు అవుతున్నా, కూరగాయల సాగుకు ఉద్యానశాఖ నుంచి అవసరమైన ప్రోత్సాహం అందడం లేదని రైతులు చెబుతున్నారు. యాసంగి పంట చేతికి వస్తే మరో మూడు వారాల్లో కొంత వరకు ధరలు దిగివస్తాయని వ్యాపారులు పేర్కొంటున్నారు.

# సిటీ బస్సులకు హైడ్రాలిక్ డోర్స్...



**హైదరాబాద్,తెలంగాణ దిశ:** బస్సుల్లో ఫుట్‌బోర్డు ప్రయాణాలకు చెక్ పెట్టేందుకు టీజీఎస్‌ఆర్టీసీ కొత్త ఎలక్ట్రిక్ బస్సుల్లో హైడ్రాలిక్ ఆటోమేటిక్ డోర్లు తెచ్చింది. బస్సు ఆగితేనే డోర్లు తెరుచుకుంటాయి, కదులుతుంటే ఆటోమేటిక్‌గా మూసుకుంటాయి. ముఖ్యంగా విద్యార్థుల భద్రత కోసం ఈ వినూత్న మార్పులు చేశారు. ఈ కొత్త బస్సులు ప్రమాదాలను తగ్గించి, ప్రయాణాన్ని సురక్షితంగా మారుస్తాయని అధికారులు ఆశిస్తున్నారు. హైలైట్:ఫుట్‌బోర్డు ప్రయాణాలు, ప్రమాదాలకు చెక్బస్సుల్లో ఫుట్‌బోర్డు ప్రయాణాలు, కదులుతున్న బస్సుల నుంచి దిగడం వంటి ప్రమాదకర విన్యాసాలకు అడ్డుకట్ట వేసేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వినూత్న మార్పులు చేపట్టింది. ప్రయాణికుల, ముఖ్యంగా విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని కొత్తగా ప్రవేశపెడుతున్న ఎలక్ట్రిక్ బస్సుల్లో అత్యాధునిక హైడ్రాలిక్ ఆటోమెటిక్ డోర్ వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. స్టేజీ వద్ద బస్సు పూర్తిగా ఆగినప్పుడు మాత్రమే ఈ డోర్లు తెరుచుకుంటాయి. బస్సు కదులుతున్నప్పుడు లేదా వేగంగా ఉన్నప్పుడు ఇవి ఆటోమెటిక్‌గా మూసుకుని లాక్ అవుతాయి. దీనివల్ల ప్రయాణికులు పరిగెత్తుకుంటూ వచ్చి బస్సు ఎక్కడం, కదులుతున్న బస్సు నుంచి దిగిపోవడం లేదా ఫుట్‌బోర్డుపై వేలాడటం కుదరదు. ఈ వ్యవస్థ విమానాశ్రయ బస్సులు (ఏసీ ఇంద్ర), హైఎండ్ డీలక్స్ బస్సుల్లో ఉండే సాంకేతికత తరహాలో పనిచేస్తుంది.

యినగరంలో జరిగిన ప్రమాదాలపై ఆర్టీసీ అధికారులు లోతుగా అధ్యయనం చేశారు. ఎక్కువ ప్రమాదాలు ఫుట్‌బోర్డు ప్రయాణాల వల్లే జరుగుతున్నాయని గుర్తించిన అధికారులు, ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్న మార్గాలపై దృష్టి సారించారు. ప్రయోగాత్మకంగా హయత్‌నగర్-2 డిపో పరిధిలో 45 'గ్రీన్ మెట్రో ఎక్స్‌ప్రెస్' ఎలక్ట్రిక్ బస్సులను సిద్ధం చేశారు. ప్రస్తుతం 10 బస్సులు ఇప్పటికే రోడ్డెక్కాయి. ముఖ్యంగా విద్యార్థులు అధికంగా ప్రయాణించే హయత్‌నగర్, ఇబ్రహీంపట్నం మార్గాల్లో ఈ హైడ్రాలిక్ డోర్ వ్యవస్థ ఉన్న బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చారు. హకీంపేట కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న డ్రైవర్లు రాగానే.. మిగిలిన 35 బస్సులు కూడా త్వరలో తిరగనున్నాయి. డిసెంబరు నాటికి మరిన్ని ఈ-బస్సులు ఈ మార్గాల్లో అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు.ఈ కొత్త ఎలక్ట్రిక్ బస్సులు ఒక్కొక్కటి సుమారు 60 మంది ప్రయాణికులు సౌకర్యవంతంగా కూర్చుని లేదా నిలబడి ప్రయాణించేలా రూపొందించబడ్డాయి. వీటి ద్వారా ఆక్యుపెన్సీ పెరుగుతుందని డిపో అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. మేడ్చల్-సికింద్రాబాద్, సికింద్రాబాద్-దిల్‌సుఖ్‌నగర్, సికింద్రాబాద్-ఉప్పల్,కోఠి-రామంతాపూర్,మెహిదీపట్నం-ఆరాంఘర్,ఎల్బీనగర్- ఇబ్రహీంపట్నం,ఉప్పల్-ఘట్‌కేసర్ మార్గాల్లో విద్యార్థులు భారీ సంఖ్యలో రాకపోకలు సాగిస్తారు. కాబట్టి ఇక్కడ ఈ కొత్త బస్సులను అత్యధిక సంఖ్యలో ప్రవేశపెట్టడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా అరికట్టవచ్చునని అధికారులు భావిస్తున్నారు.

# రైతును రాజుగా చూడాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం



**- దశాబ్దాలుగా రైతులు ఎదురుచూస్తున్న**
**నీటి సమస్య ఫీడర్ ఛానల్ తో పరిష్కారం.. ఎమ్మెల్యే**

**జయశంకర్ భూపాలపల్లి,తెలంగాణ దిశ:** రైతును రాజుగా చూడాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఎమ్మెల్యే గణపురం మండలంలోని వివిధ గ్రామాలల్లో పర్యటించారు. బుద్దారం గ్రామంలో రూ.14కోట్లతో రామప్ప చెరువు నుండి వంగపల్లి వాని చెరువుకు పూర్తయిన ఫీడర్ ఛానల్ పనులను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే నీటిని గేట్ వాల్వ్ తిప్పి దిగువకు వదిలారు. భూపాలపల్లి ప్రాంత రైతాంగానికి నీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా, వ్యవసాయ అవసరాల నిమిత్తం సకాలంలో నీరు అందేలా ఈ ఫీడర్ ఛానల్ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రైతు సంక్షేమం మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని ఎమ్మెల్యే అన్నారు. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న నీటి సమస్య పరిష్కారానికి ఇది పెద్ద మైలురాయి అవుతుందని ఎమ్మెల్యే అభిప్రాయం వ్యక్తం చేశారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మండలంలోని మైలారం, గాంధీనగర్, గణపురం, నగరంపల్లి, అప్పయ్యపల్లి, పరశురాంపల్లి, బసవరాజుపల్లి గ్రామాలల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే జీఎస్సార్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... రైతులు ఆరుగాలం కష్టపడి శ్రమించి పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రజా ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరలు పొందాలని రైతులను ఎమ్మెల్యే కోరారు. రైతుల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎవరూ ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా జరపాలని సంబంధిత శాఖల అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, రైతులు ఉన్నారు.

## తేనెటీగల పెంపకం రైతులకు లాభదాయకం

### రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి,తెలంగాణ దిశ:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వారి ఆధ్వర్యంలో రైతులకు శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకం ఉచిత శిక్షణ శిబిరాన్ని వారు సందర్శించిన సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతో పాటు తేనెటీగల పెంపకం ద్వారా లాభదాయం అదనపు వనరుగా ఉంటుందని వారు తెలుపుతూ. పెంపకానికి అయ్యే ఖర్చులు ఎన్ బీబీ ద్వారా సబ్సిడీ పొందే అవకాశం ఉంటుందని,ఇట్టి శిక్షణలో రైతులు పాల్గొనాలని తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి గారు తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పంతకాని తిరుమల సమ్మయ్య ,కుంభం రమేష్ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, శిక్షణ నిర్వాహకులు జ్యోతి, సంజనా,రఘు రైతులు తదితరులు పాల్గొన్నారు

## చిన్నారులకు పోషక విలువగల ఆహారం తినిపించాలి



**కమాన్ పూర్,తెలంగాణ దిశ:** చిన్నారులకు పోషక విలువ గల ఆహారాలు తినిపించాలిఅని రొంపి కుంట గ్రామ కార్యదర్శి ఝాన్సీ అన్నారు. రొంపి గుంట గ్రామంలో అంగ న్వాడి టీచర్ గుమ్మడి శారద ఆధ్వర్యంలో మహిళలకు క్రీడా పోటీలను నిర్వహించారు. అలాగే చిన్నారులకు అన్నప్రాసన చేశారు.ఈ సందర్భంగా గెలుపొందిన మహిళలకు గ్రామ కార్యదర్శి ఝాన్సీ చేతులమీదుగా బహుమతులను అందజేయడం జరిగింది. ఆటపాటల ద్వారా విద్య నేర్పడం పిల్లల బరువు తీయడం ఎత్తు తీయడం ప్రతి తల్లి అంగన్వాడి సెంటర్‌కు రావాలని సూచించారు.గర్భిణీ స్త్రీలు బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని ఝాన్సీ సూచించారు. ప్రతి ఒక మహిళ పిల్లలకు తమ పాలు తప్పకుండా ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లులు చిన్నారులు పాల్గొన్నారు.

# సినిమా..

## 'పెద్ది' మూవీ పాటకు టీడీపీ నేత డ్యాన్స్



'పెద్ది'మూవీ 'చికిరి చికిరి' పాటకు టీడీపీ నేత డ్యాన్స్ ఫిదా అయిన పెద్ది డైరెక్టర్మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా నటిస్తున్న 'పెద్ది' సినిమా నుంచి విడుదలైన 'చికిరి చికిరి' పాట సోషల్ మీడియాలో దుమ్ము రేపుతోంది. యువతతో పాటు రాజకీయ నాయకులు కూడా ఈపాటకు ఫిదా అవుతున్నారు. తాజాగా కడప జిల్లాకు చెందిన టీడీపీ నాయకుడు పంతగాని నరసింహ ప్రసాద్ ఈ పాటకు అదిరిపోయే స్టెప్పులేశారు. కుటుంబ వేడుకలో చేసిన ఈ డ్యాన్స్ ఇప్పుడు ఇంటర్నెట్‌ను ఓ ఊపు ఊపేస్తోంది.రైల్వే కోడూరుకు చెందిన నరసింహ ప్రసాద్, ఇటీవల ఒక ఫ్యామిలీ ఫంక్షన్‌లో పాల్గొని భార్యసోదరుడు, ఇతర బంధువులతో కలిసి 'చికిరి చికిరి' పాటకు జోష్‌గా నర్తించారు. ఈ సరదా డ్యాన్స్ వీడియోను ఆయనే సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు."చాలా రోజుల తర్వాత కుటుంబంతో గడపడం సంతోషం గా ఉంది. సరదాగా వేసినస్టెప్పులు మాత్రమే రామ్ చరణ్ ఫ్యాన్స్ కోప్పడకండి" అనిక్యాప్షన్ జోడించడం హైలైట్‌గా మారింది. ఈ వీడియోకాస్తా వైరల్ అవ్వడంతో 'పెద్ది'దర్శకుడు బుచ్చిబాబు సానాకూడా అది గమనించారు. ఆయన వీడియోను రీట్వీట్ చేస్తూ ప్రశంసలు కురిపించడంతో రామ్‌చరణ్ అభిమానులు సోషల్ మీడయాలోపండగ చేసుకుంటున్నారు. ప్రస్తుతంటీడీపీసాంస్కృతిక విభాగ అధ్యక్షుడిగా ఉన్న పంతగాని నరసింహ ప్రసాద్ నటుడు కూడా. దివంగతమాజీ ఎంపీ,నటుడు శివప్రసాద్‌కు అల్లు డుకావడం విశేషం. ఇక 'పెద్ది'పాన్ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్ తోతెరకెక్కుతోంది.రామ్‌చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయి న్‌గా నటిస్తుండగా, శివరాజ్‌కుమార్, జగపతిబాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందించిన ఈచిత్రం 2026 మార్చి 27న విడుదల కానుంది. ఇటీవలవిడుదలైన 'చికిరిచికిరి' పాట యూట్యూబ్‌లో 75 మిలియన్ల వ్యూస్ దాటడం విశేషం. అభిమానులు, సెలబ్రిటీలు చేస్తున్న రీల్‌లు, డ్యాన్స్ వీడియోలతో ఈ పాట సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతూ ముందుకు దూసుకుపోతోంది. ఈ సినిమా కూడా బాక్సాఫీస్ దగ్గర భారీహిట్ కొట్టడం ఖాయం అని జోస్యాలు చెబుతున్నారు. రామ్ చరణ్ గతచిత్రం గేమ్ ఛేంజర్ బాక్సాఫీస్ దగ్గర నిరాశపరచడంతో ఇప్పుడు పెద్దిపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

### ఈసారి మరింత బోల్డ్‌గా, ఫన్‌గా..

## ఇషా రెబ్బా ..'3 రోజెస్ సీజన్ 2'


తెలుగు ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'ఆహా'లో సూపర్ హిట్ అయిన '3 రోజెస్' వెబ్ సిరీస్ ఇప్పుడు రెండవ సీజన్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా సీజన్ 2 టీజర్‌ను విడుదల చేసింది చిత్రబృందం.మొదటి సీజన్‌లో ఇషా రెబ్బా, పాయల్ రాజ్‌పుత్, పూర్ణ ప్రధాన పాత్రల్లో నటించగా.. ఈ సీజన్ 2లో ఇషా రెబ్బాతో పాటు రాశీ సింగ్ మరియు కుషిత కల్లపు కొత్త'రోజెస్'గా కనిపించనున్నారు. కమెడియన్ వైవా హర్షతో పాటు సత్య కూడా నవ్వులు పూయిం చడానికి రెడీగా ఉన్నారు. ఎస్.కె.ఎన్ నిర్మాణంలో, కిరణ్ కారవల్ల దర్శకత్వంలో రూపొందిన ఈ సిరీస్ డిసెంబర్ 12 నుంచి ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ప్రస్తుతం వైరల్‌గా మారిన ఈ టీజర్‌ను మీరు కూడా చూసేయండి.




## వారణాసిలో మ్యూజిక్ అదుర్స్




ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ట్రెండింగ్‌లో ఉన్న సినిమా 'వారణాసి'. రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా తెరకెక్కుతోన్న ఈ యాక్షన్ అడ్వెంచర్ మూవీకి సంబంధించిన ప్రతి వార్త క్షణాల్లో వైరల్ అవుతోంది. ప్రజలు కూడా ఈ మూవీపై క్యూరియసిటీతో ఉన్నారు. తాజాగా చిత్ర సంగీత దర్శకుడు కీరవాణి ఈ సినిమాపై మ్యూజికల్ అప్‌డేట్ ఇచ్చారు. గోవా వేదికగా జరుగుతోన్న ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫి) వేడుకలకు హాజరైన కీరవాణి.. 'వారణాసి'లో సంగీతం ఎవరూ ఊహించని స్థాయిలో ఉంటుందన్నారు. 'అభిమానులు ఈ చిత్రంలో అద్భుతమైన సంగీతాన్ని వింటారు. అంతకు మించి ఇప్పుడే ఈ ప్రాజెక్ట్ గురించి ఏం చెప్పలేను. 'వారణాసి'లో మొత్తం ఆరు పాటలు ఉంటాయి. మనం చేసేపని ఏదైనా కానీ.. దానిపై మనకు స్పష్టత, మనపై మనకు నమ్మకంఉంటే ఏవిషయమూ గందరగోళంగా అనిపించదు. ఒత్తిడిగాకూడా ఉండదు. నాకుఈ ప్రాజెక్ట్ విషయంలో ఎటువంటి గందరగోళంలేదని చెప్పారు. ఇప్పటికే ఈ సినిమాలో 'రణ కుంభ' ఆడియో సాంగ్ ప్రేక్షకులను ఆకట్టుకుంటూ యూట్యూబ్‌లో ట్రెండ్ సృష్టిస్తోంది. రాజమౌళి తెరకెక్కించే సినిమాలకు ఆయన సోదరుడు కీరవాణి సంగీతం అందిస్తారు. గతంలో వీరిద్దరి కాంబోలో వచ్చిన 'స్టూడెంట్ నెం.1', 'యమదొంగ', 'మగధీర', 'ఈగ','బాహుబలి'లోని పాటలు నేటికీ సోషల్‌మీడియా రీల్స్‌లో వైరల్ అవుతూనే ఉన్నాయి. ఇక



వీరి కాంబోలో వచ్చిన 'ఆర్ఆర్ఆర్'లోని 'నాటు నాటు' పాటను ఆస్కార్ వరించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం 'వారణాసి'కి సంబంధించిన ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో పలు భాషలకు చెందిన అగ్రతారలు నటిస్తున్న నేపథ్యంలో దీని బ్జడెట్‌పై వార్తలు వెలువడుతున్నాయి. వీరికి భారీ పారితోషికం ఇవ్వనున్నారని టాక్ వినిపిస్తోంది. ఇక ఈ చిత్రబ్జడెట్ ఏకంగా రూ.1100 కోట్లని ప్రచారం జరుగుతోంది.

## మా నిలయం.. ఓ గ్రంథాలయం




చాలామంది రిటైర్ అయ్యాక విశ్రాంతిని కోరుకుంటారు. కానీ, రిటైర్డ్‌లైఫ్‌ను సమాజానికి అంకితం చేశారు ఈ దంపతులు. ప్రభుత్వ ఉద్యోగానికి సిద్ధమవుతున్న గ్రామీణ యువత కోసం తమ నివాసాన్నే గ్రంథాలయంగా మార్చారు. నిరుద్యోగులకు బతుకుబాట చూపుతున్నారు. వారే ఖమ్మం పట్టణానికి చెందిన చావా దుర్గాభవాని, పారుపల్లి అజయ్‌కుమార్ దంపతులు. రూ.20 లక్షలు వెచ్చించి గ్రంథాలయం ఏర్పాటు చేసి, ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా ఉద్యోగార్థులకు చుక్కానిగా నిలుస్తున్న ఈ దంపతులను జిందగీ పలకరించింది. ఆ విశేషాలే ఇవి.. తమ తండ్రులు ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులు కావడంతో వాళ్ల ప్రభావం ఈ ఇద్దరిపై పడింది. ఆ స్ఫూర్తితోనే టీచరు కొలువులు సాధించారు. అందుకే వారి జ్ఞాపకార్థంగా వారి పేర్లను తమ గ్రంథాలయానికి పెట్టుకున్నారు.పెద్ద రీడింగ్ హాల్‌కు అజయ్ కుమార్ తండ్రి పేరుతో 'పారుపల్లిసత్యనారాయణ పుస్తక పూదోట' అని,మినీ రీడింగ్ హాల్‌కు దుర్గా భవాని తండ్రి పేరైన 'చావా రామారావు' అని పేరు పెట్టి విజ్ఞానాన్ని అందిస్తున్నారు. పోటీపరీక్షలతోపాటు సాహితీ ప్రియుల కోసం వివిధ భాషలకు చెందిన గ్రంథాలను ఇక్కడ పొందుపరిచారు.'ఇద్దరం గొప్పగా చదువుకున్నాం. మంచి ఉదోగ్యాల్లో స్థిరపడ్డాం! ఇక సమాజంతో మనకేంటి పని' అని ఏనాడూ అనుకోలేదు ఆ దంప తులు. ఉన్నతమైన ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి.. సమాజ నిర్మాణంలో తమవంతు పాత్ర పోషించారు అజయ్, దుర్గాభవాని. పదవీ విరమణ తర్వాత కూడా అదే లక్ష్యంతో ముందుకుసాగుతున్నారు. ఖమ్మం జిల్లాకు చెందిన చావా దుర్గా భవానికి చదువంటే ఇష్టం. ఆమె తండ్రి ఉపాధ్యాయుడు కావడంతో కూతురును చక్కగా ప్రోత్సహిం చాడు. అలా కష్టపడి 1997లో ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా కొలువు సాధించింది. అదే జిల్లాకు చెందిన పారుపల్లి అజయ్‌కుమార్ కూడా చదువులో మొదట్నుంచీ చురుకే! ఇంటర్ కాగానే టీటీసీ పూర్తిచేశారు. 1986లో ఎస్‌జీటీ టీచర్‌గా తన ప్రస్థానాన్ని మొదలు పెట్టారు. అజయ్, దుర్గ బంధువులు కావడంతో ఇద్దరికీ పెద్దలు పెండ్లి నిశ్చయం చేశారు.

అజయ్ ఉద్యోగం చేస్తూనే ఉన్నత చదువులు చదివి జూనియర్ కాలేజీ అధ్యాపకుడిగా పదోన్నతి పొందారు. అధ్యాపకుడిగా రిటైర్ అయ్యారు. తండ్రి ఉపాధ్యాయ వృత్తి చేస్తున్నా.. దుర్గాభవాని బాల్యంలో ఆటుపోట్లకు కొదువ లేదు. 'బతకలేక బడిపంతులు' అనే ఆ రోజుల్లో.. వాళ్ల కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు తరచూ సవాళ్లు విసిరేవి. కొత్త పుస్తకాలు కొనాలన్నా జేబులు తడుముకోవాల్సిన పరిస్థితులు ఉండేవి. సెకండ్ హ్యాండ్ పుస్తకాలు కొని చదువు వెళ్లదీసింది దుర్గా భవాని. మరోవైపు చిన్నప్పుడు అజయ్ కుమార్ పరిస్థితీ దాదాపు ఇంతే! ఇద్దరూ కష్టాలు చూసి పెరిగిన వాళ్లు కావడంతో, వృత్తిలో స్థిరపడిన తర్వాత కష్టాల్లో ఉన్న ఇతరులను ఆదుకోవడం తమ బాధ్యతగా భావించారు. ఉప్పు, పప్పు దానం చేసి గొప్పకు పోలేదు వాళ్లు. విద్యార్థులకు అండగా నిలిచారు. ఆర్థిక స్థోమత లేని విద్యార్థులకు, ఉద్యోగాన్వేషణలో ఉన్న యువతకు అండగా నిలవాలని భావించారు.

**రూ.20 లక్షలు వెచ్చించి..:** కుటుంబ బాధ్యతలు ఎన్ని ఉన్నా.. ఉన్నంతలో నలుగురికి సాయం చేస్తూ వచ్చారు. రిటైర్ అయ్యాక కూడా పనిచేస్తూనే ఉండాలనే ఆలోచన అజయ్‌ది. తాను రిటైర్ అవ్వగానే భార్యతో 'ఇకనుంచి ఈసామాజానికి మరింత సేవ చేయాలనుంది' అని తన మనసులో మాట చెప్పారు. అందుకు ఆమె కూడా అంగీకరించింది. ఇద్దరూ ఒక్కటిగా ఆలోచించి.. తమలాగా కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలనే వారికి చే యుతనివ్వాలని నిర్ణయానికి వచ్చారు. పదిమందికి డబ్బులివ్వడం తోనో, నాలుగు పుస్తకాలు కొనివ్వడంతోనో తమ బాధ్యత పూర్తవు తుందని అనుకోలేదు.తమ ఇంటినే గ్రంథాలయంగా మార్చారు. ఉద్యోగార్థులు, విద్యార్థులు తమ ఇంటికి వచ్చి కావాల్సినవి చదువుకునేలా ఏర్పాటు చేశారు. అలా వికసించిన విద్యావనమే 'పారుపల్లి సత్యనారాయణ పుస్తక పూదోట'. తమ ఇంట్లోని మొదటి అంతస్తు మొత్తాన్ని గ్రంథాలయంగా మార్చేశారు. రూ.20 లక్షలు వెచ్చించి.. మౌలిక వసతులు కల్పించడంతోపాటు పుస్తకాలు సమకూర్చారు.

అలా 2019లో గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ప్రతి రోజూ ఉదయం ఆరు గంటల నుంచి రాత్రి పది గంటల వరకు ఇది అందరికీ అందుబాటులో ఉంటుంది. లైబ్రరీ నిర్వహణ, కొత్త పుస్తకాలు తీసుకురావడం ఇవన్నీ అజయ్‌కుమార్ పనులు. యువతకు ఉద్యోగ నోటిఫికేషన్ల వివరాలు తెలియపరచడం, సిలబస్ వివరించ డం దుర్గాభవాని కర్తవ్యం. ఇలా ఇద్దరూ కలిసి తమ ఇంటిలో 8000కు పైగా పుస్తకాలను అందుబాటులో ఉంచి.. నిరుద్యోగులకు బాసటగా నిలుస్తున్నారు.


**ఎందరికో కొలువులు:** ఖమ్మం చుట్టుపక్కల గ్రామాల నుంచి పోటీపరీక్షలకు సిద్ధమయ్యే వారికి ఈ గ్రంథాలయం ఓ దేవాలయంతో సమానం. వేలకు వేలు కట్టి కోచింగ్ తీసుకోలేని వారికి ఉ



చితంగా పుస్తకాలిచ్చి ఉద్యోగం వచ్చేవరకు చదివిస్తున్నారు వీళ్లు. దూరప్రాంతాలకు చెందినవాళ్లు సైతం టౌన్‌లోనే రూమ్ అద్దెకు తీసుకొని నిత్యం ఈ గ్రంథాలయానికి వచ్చి తమ ప్రిపరేషన్ కొనసాగిస్తున్నారు. ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటివరకు ఇక్కడ చదువుకున్నవాళ్లలో 15 మంది పోలీసు ఉద్యోగాలు, 25 మంది టీచర్ కొలువులు సాధించడంతోపాటు పలువురు నేవీ, ఆర్మీ, రైల్వే లాంటి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. గ్రంథాలయ నిర్వహణకు గానూ ప్రతి నెలా రూ.25 వేలకుపైగా సొంత నిధులు ఖర్చుచేస్తున్నారు అజయ్, దుర్గాభవాని దంపతులు.

భవిష్యత్తులో మరిన్ని సేవలు..:

ప్రతిపనిలో కూడా జవాబుదారీగా ఉండాలనే ఆలోచనతో వాళ్ల సన్నిహితులతో కమిటీ ఒకటి వేసుకున్నారు. ఇక్కడ చదువుకొని ఉద్యోగాలు సాధించిన వాళ్లు ఎంతో కొంత డొనేషన్ రూపంలో పంపుతుంటారు. ఆ డబ్బుతో పుస్తకాలు కొంటుంటారు. ప్రస్తుతం దుర్గాభవాని ఖమ్మం పట్టణంలోనే ప్రభుత్వ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. లైబ్రరీ నిర్వహణలో ఇద్దరూ తలమునకలుగా ఉంటారు. భవిష్యత్తులో గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి పరచాలని భావిస్తున్నారు. ఫ్యాకల్టీని ఏర్పాటు చేసి ఉద్యోగార్థులకు ఉచిత తరగతులు నిర్వహించాలనే తలంపుతో ఉన్నారు. సర్కారు కొలువు సాధించడానికి గ్రామీణ విద్యార్థులకు తోడ్పాటు అందివ్వడమే తమ లక్ష్యం అని చెబుతున్న అజయ్, దుర్గాభవాని దంపతులకు మనమూ హ్యాట్సాఫ్ చెబుదాం!



Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215